## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :10 సంచిక: 08 హైదరాబాద్ 2010 డిశంబరు పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# యాప్రాల్‌లో ఏకాహం

**2010 ఫిబ్రవరి 19 ఉదయం 5 గంటల నుంట సా॥ 5 గంటల వరకు**

2010 ఫిబ్రవరి 19 ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ గోదావరి గార్డెన్స్, ప్లాట్ నంబరు 32, యాప్రాల్, సికింద్రాబాద్–(ఫోన్–9959553218) మెహెర్‌బాబా వారి ఏకాహం ఏర్పాటు చేసినట్లు బాబా ప్రేమికులు అధికసంఖ్యలో పాల్గొనవల్సిందిగా మల్లాది కృష్ణానంద్ కోరుతున్నారు. పాస్‌పోర్టు ఆఫీసు, సికింద్రాబాద్ నుండి యాప్రాల్‌కు ఆర్. టి. సి. బస్సు నంబరు 24, 24 బి ప్రతి ఐదు నిముషాలకు ఉన్నాయని ఆయన తెలిపారు.

# ఏలూరు బాబా సెంటర్ 58వ వార్షికోత్సవం

**2010 డిశంబరు 25. ఉ॥ 5 గంటల నుండి మ॥ 1.30 దాకా.**

ఏలూరు కట్టా సుబ్బారావు తోటలోని బాబా సెంటర్ 58వ వార్షికోత్సవం 2010 డిశంబరు 25న ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1.30 దాకా నిర్వహిస్తున్నట్లు ఆహ్వానం పంపారు. 1952 లో మెహెర్‌బాబా తన తొలి ఆంధ్రా పర్యటనలో భాగంగా ఈ సెంటర్‌కు బాబా స్వయంగా శంఖుస్థాపన చేశారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా మెహెరాబాద్ నుండి శ్రీ రమేష్ జంగ్లీ, ఆయన భార్య శ్రీమతి జయశ్రీ జంగ్లీ విచ్చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి, సుమారు ఒక గంట నిడివిగల **"మెహెర్ అవతరణ"** దృశ్య కావ్యాన్ని ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.08812- 250358/ 224508 సంప్రదించగలరు.

ఆసక్తిగల బాబా ప్రేమికులు డిశంబరు 24 సాయంత్రానికే విచ్చేయవల్సిందిగాను, అందుకు తగిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆహ్వాన కమిటీ పేర్కొంది.

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040-27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





# బాబా సందేశం

**విధేయత ప్రేమ నుండే జనిస్తుంది.**

Obedience is the outcome of LOVE .

**-మెహెర్‌బాబా**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. కేశవ్ నారాయణ నిగం | 6-11 |
| 3. మెహెర్ గాన మంజరి | 12 |
| 4. సాధు క్రిష్టియన్ లీక్ | 13-15 |
| 5. వారణాసిలో నవజీవనం | 16-17 |
| 6. క్రొత్త పుస్తకాలు | 18 |
| 7. లార్డ్ మెహెర్ | 20-24 |
| 8. ప్రత్యేక వ్యాసం అమరతిధి | 25-35 |
| 9. బాటసారులు | 36-37 |
| 10. మా మాటలు | 38-39 |


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# అవతారుని 42 వ అమరతిథి

42వ అవతారుని అమరతిథి సందర్భంగా 2011 జనవరి 30 ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి 1, మధ్యాహ్నం 12 గంటలదాకా ఎగువ మెహెరాబాద్‌లోని బాబా సమాధి సమక్షంలో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, యావన్మంది బాబా ప్రేమికులు అమరతిథికి హాజరుకావల్సిందిగా బాబా ట్రస్ట్, చైర్మన్, శ్రీ భావూకల్చూరి ఒక ప్రకటనలో కోరారు. యాత్రీకులను జనవరి 30 ఉదయం 8 గంటల నుంచి మెహెరాబాద్‌లో ఏర్పాటుచేసే బస లోనికి అనుమతిస్తారని ఆయన అన్నారు. అమరతిథికి హాజరు కాగోరువారు దిగువ మెహెరాబాద్‌లో తగిన వసతి సౌకర్యం పొందగోరువారు, "**అమరతిథి డొనేషన్స్ పేరున** రూ.50/- మనీ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా **2011 జనవరి 7లోగా** అందునట్లు ఈ క్రింది అడ్రస్సుకు పంపవల్సింది. ఈ నగదు పంపుతూ అమరతిథిలో పాల్గొనే స్త్రీ, పురుషుల వివరాలు విడివిడిగా ప్రత్యేకంగా తెలియజేయవల్సిందిగా ఆయన కోరారు. **అడ్రస్సు - అమరతిథి డొనేషన్స్, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్‌బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహరాష్ట్ర - 414 001.**

జనవరి 30 నుండి మెహెరాబాద్‌కు విచ్చేయు ప్రేమికుల సౌకర్యార్థం అహ్మద్‌నగర్ రైలు స్టేషన్, బస్టాండ్‌లనుండి స్థానిక ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అలాగే పరుపులు అద్దెకు తీసుకొనదలచినవారు రూ.45/- చొప్పున ఈ క్రింది అడ్రస్సుకు పంపవల్సింది. **శ్రీ అశోక్ సేఠ్, విలాస్ మండప్, శని చౌక్, జునా మంగల్‌వార్ బజార్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర - 414 001.** ముందుగా అమరతిథి డొనేషన్స్ పంపలేనివారు, దిగువ మెహెరాబాద్‌లోని ఎంక్వైరీ కౌంటర్‌లో రూ.100/- చెల్లించి ఎంట్రీ టోకెన్ పొందవచ్చునని శ్రీ భావూ పేర్కొన్నారు.

## ఆంధ్రా రెస్ట్ హౌస్‌లో

మెహెరాబాద్‌లోని ఆంధ్రా రెస్ట్ హౌస్‌లో ఈ దఫా సుమారు 120 మందికి పైగా వసతి సౌకర్యం కల్పించనున్నట్లు కార్యదర్శి శ్రీ వై.యస్. రావ్ (09848111671) తెలిపారు. ఐతే, ఆంధ్రా రెస్టు హౌసు నిర్మాణంలో భాగంగా జీవిత సభ్యత్వం పొందినవారికి వసతి కల్పనలో ప్రాధాన్యత ఇవ్వనున్నామని ఆయన అన్నారు. వృద్ధులకు సుమారు 60 మంది వరకూ మంచాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు.

ప్రస్తుత డైనింగ్ హాలు పైభాగాన సిమెంటు రూఫ్ వేయాలని, తద్వారా మరో 50 మందికి పైగా ప్రేమికులకు బస ఏర్పాటుచేయడానికి ప్రతిపాదించామని, ఈ పనులు అమరతిథి నాటికి పూర్తిచేయాలని భావిస్తునట్లు శ్రీ రావ్ తెలిపారు. బాబా ప్రేమికులు ఇందుకు తగినట్లు జీవిత సభ్యత్వం రూ. 25 వేలు లేదా విరాళాలు ఇచ్చి ప్రోత్సహించాల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో మనవి చేశారు.





సంపాదకీయం

# అమరతిధి ప్రసాదం

ఒకప్పుడు,అంటే 1970 నుండి 1990 దాకా, ఓ రెండు దశాబ్దాలుపాటు అమరతిధికి మెహెరాబాద్ వెళ్ళిన వారికి ఇప్పటిలా రుచికర ఆహార పదార్ధాలు అందజేసే ప్రత్యేక క్యాంటీన్లు వుండేవి కావు. ఐతే, 1990 తర్వాత నోరి సీతమ్మ గారు హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వంటవాళ్ళని తీసుకెళ్ళి, ఆంధ్రా క్యాంటీనంటూ ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ఓ దశాబ్ధం పైగా బాగానే సాగింది. ఐతే, ఓ ఏడాది వంటవాళ్ళు చేసిన వంట రుచికరంగా లేదని, పదార్ధాల్లో లవణం బొత్తిగా నిండుకుందని, హత్తరి ఇంతింత డబ్బులు పెడితే మీరు చేసే నిర్వాకమిదా? అని నోరివారిని తెగ చెందనాడారు. అంతే, ఆ మరుసటి ఏడాది నోరివారి క్యాంటీన్ కాస్తా బంద్ అయ్యింది. ఆ దరిమలా విజయవాడ, కాకినాడ బాబా సెంటర్లవారు పూనుకుని తెలుగువారి జిహ్వాకు తగిన వంటకాలు అందిస్తున్నారు. ప్రస్తుతం రుచికర ఆహార పదార్ధాల లభ్యత గురించయితే, తెలుగువారికి మెహెరాబాద్‌లో అమరతిధినాడే కాదు, ఆంధ్రా రెస్టు హౌసు శ్రీ రావు గారి పుణ్యమా అని ప్రతి నిత్యం బాబా ప్రేమికులందరికీ మంచి రుచికర పదార్ధాలే దొరుకుతున్నాయి. ఏతావాతా బాబాపై మనస్సూ లగ్నం చేయగల్గుతున్నారు.. ఇదంతా అవతారుని లీల అనే బాబా ప్రేమికుల ధృఢ నమ్మకం. **42వ అమరతిధి విషయానికి వచ్చేసరికి మరో ముందడుగు వేశామనిపిస్తుంది.** కరీంనగర్ జిల్లాలోని తెట్టెకుంట అగ్రహారం ఆ చుట్టుప్రక్కలగల బాబా సెంటర్ల వారు ఈ ఏడాది అమరతిధికి వచ్చే బాబా ప్రేమికులు సుమారు 7వేల మందికి జనవరి 31న ఉచితంగా ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనం బాబా ప్రసాదంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం సుమారు పది మంది వంటవారిని, నూరుమంది పనివారలతో కూడిన బృందాన్ని కరీంనగర్ నుండి తీసుకువెళ్తున్నారు. ఇదే మాదిరి మరో వెయ్యిమందికి, పూటకు 350 మంది చొప్పున బాబా ప్రసాదంగా భోజనం ఏర్పాట్లు, జనవరి 30, 31 తేదీలలో మెహెరాబాద్‌లో ఖిలాస్‌పూర్ రామారావు గారి ఇంటి దగ్గర వారి కుటుంబీకులు మరో పెద్ద కార్యక్రమం చేపట్టారు. కాగా, మచిలీపట్నం బాబా సెంటరు తరఫున తాడేపల్లి బసవయ్యగారి కుటుంబీకులు మౌనంగా చాలామందికి ప్రతి అమరతిధికి ఎందరికో భోజన వసతి కల్పిస్తున్నారు.ఇందరు ఇంత పెద్ద ఎత్తున భోజన ఏర్పాట్లు చేస్తుంటే, బాబా ప్రేమికులు ఎలాంటి అరమరికలూ లేకుండా, నిర్వాహకులతో సహకరించేలా వేళకు వెళ్ళి బాబా ప్రసాదాన్ని మనసారా ఆస్వాదించాలని మనవి. **మనకి లేదా-పోదా** అంటూ మళ్ళీ క్యాంటీన్‌ల దారి పట్టరాదని గమనించాలి. అంతేకాదు, ఒంట్లో సత్తువ వుంటే, ప్రతివారు భోజనానికి వెళ్ళేముందో లేదా అ తర్వాతనో స్వచ్ఛందంగా భోజనాల వద్దనలో నిర్వాహకులతో సహకరించాలనీ మనవి.

(గత సంచిక తరువాయి) **స్వీయ చరిత్ర - ధారావాహికం**

# మెహెర్‌బాబాతో నా జీవిత యాత్ర

# (My Life story with Meher Baba)

**- కేశవ్ నారాయణ్ నిగం**

హమీర్‌పూర్ (ఉ.ప్ర)

## 1953- మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటన

మెహెర్‌బాబా ఆంధ్రా పర్యటనలో భాగంగా, నన్ను, నాతోపాటు మరో 13 మందిని బాబా వారి పర్యటనలో పాల్గొనమని బాబా ఆదేశించారు. ఆ మాదిరిగా మేం మొత్తం 14 మందిమి 1953 జనవరి 17న మెహెర్‌బాబాను విజయవాడలో కలుసుకున్నాం.

ఆ రోజుల్లో నేను ఆర్థికంగా చాలా కష్టాల్లో వున్నాను. అంతక్రితం సుమారు పది మాసాలుగా నిరుద్యోగిగా వున్నాను. నాకు అన్యాయం జరిగిందని చెప్పి ప్రభుత్వాధికారులకు పెట్టుకున్న అర్జీలన్నీ బుట్టదాఖలయినాయి. అప్పట్లో నా తమ్ముడు దేవేంద్ర స్వరూప్ నిగం హరిద్వార్ లోని ఆయుర్వేదం కళాశాలలో చదువుకుంటున్నాడు. వాని బాధ్యతంతా నాపైనే వుంది. వాని చదువులకు డబ్బు సర్దుపాటు చేయడం కష్టమని, చదువు ఆపివేసి స్వగ్రామం వచ్చేయమని కబురు చేశాను. ఈ విషయం బాబాకు విజయవాడ పర్యటనలో తెలిసి, వానికి తగిన సహాయం తాను అందిస్తానని చెప్పి, ఆతడిని తిరిగి చదువులకు పంపమని నన్ను ఆదేశించారు. అంతేకాదు, గతంలో నేను చేసే వుద్యోగం వస్తే సరేసరి, లేదంటే 1953 ఏప్రిల్ దాకా ఎక్కడా ఎలాంటి చిన్నా చితకా నౌకరీలు చేయొద్దని బాబా నన్ను ఆదేశించారు.

నా తమ్ముని చదువు సమస్య తీరిపోవడంతో నేనెంతో ఆనందంగా వున్నాను. బాబావారి సమక్షంలో 1953 జనవరి 18 నుండి 28 దాకా చాలా సంతోషంగా పాల్గొన్నాను. బాబాతో పాటు ఆంధ్ర ప్రాంతంలో పలు ప్రజాదర్శన కార్యక్రమాలలో పాల్గొన్నాను. 1953 జనవరి 25న ఏలూరులో కట్టా సుబ్బారావు తోటలో బాబా స్థానిక ప్రజానీకానికి దర్శనం ఇచ్చారు. ఆ రోజున బాబా వారందరి సమక్షంలో నన్ను మెహెర్ చాలీసా పాడమన్నారు. మెహెర్ చాలీసాలోని 40 చరణాలు విన్నాక, **"They touch my heart!"** అని చెప్పి- ఆనాటి ఆ సమావేశాన్ని **"After recitation of these coupletes by Keshava, there remains nothing".**





కేశవనారాయణ్ ఆ చరణాలు చదివాక మరింకేం వుంది అని ముక్తసరిగా చెప్పి, ఆనాటి సమావేశాన్ని బాబా ముగించారు. జనవరి 28 మధ్యాహ్నం- ఏలూరు నుంచి మేం హమీర్‌పూర్‌కు, బాబా- మండలి బృందం పూనేకు బయల్దేరి వెళ్ళిపోయాం.

బాబా సహవాస్ కార్యక్రమాలు హమీర్‌పూర్, ఢిల్లీ, ఆంధ్రా పర్యటనలో పాల్గొన్న తర్వాత, నాలో ఎంతో మార్పు వచ్చింది. బాబా కార్యక్రమాలు ఎలా నిర్వహించాలి అనే విషయమై నాలో చాలా స్పష్టత వచ్చింది. దాంతో హమీర్‌పూర్ జిల్లాలో బాబా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రారంభించాను. ఈ సమయంలో **'శ్రీ మెహెర్ గీతావళి'** పేరిట తెలుగు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ భాషల్లో అప్పటిదాకా వున్న అనేక బాబావారి సంకీర్తనలను ఒక చిన్న పుస్తకం మాదిరి సంకలనం చెయ్యాలనే ఆలోచన నాకు కల్గింది. అందుకు బాబా అనుమతి లభించింది. అ మాదిరిగా నేను ప్రచురించిన శ్రీ మెహెర్ గీతావళి పాటల పుస్తకం బాబా ప్రేమిక లోకానికి ఆదర్శమైన తొలి పాటల ప్రచురణగా నిల్చింది.

## Letter of authority

అది 1953 ఫిబ్రవరి మాసం. మెహెర్‌బాబా డెహ్రాడూన్‌లో తన మండలి వారందరితో వున్నారు. నన్నూ డూన్‌కు 1953 మార్చి 21 కల్లా రెండ్రోజులు ఉండేలా రావాలని లేఖ రాశారు. వచ్చేముందు హమీర్‌పూర్ బాబా ప్రేమికుల క్షేమ సమాచారం కనుక్కుని రమ్మన్నారు. నేను ఆ మాదిరిగానే డూన్‌కు మార్చి 21 కల్లా వెళ్లాను. బాబా వారిని దర్శించుకున్నాను. బాబా నా గురించి, మా మిత్రులందరి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆ మర్నాడు అంటే మార్చి 22న నాతో బాబా ఇలా అన్నారు. **1953 ఏప్రిల్ ఒకటి నుండి - 1953 అక్టోబరు 31 దాకా భగవంతుని కార్యక్రమం- నిజాయితీగా చేయగలవా?** అని ప్రశ్నించారు.

బాగా ఆలోచించుకుని జవాబు ఇవ్వమన్నారు. ఈ పని చేపట్టడంలో నీవు అనేక కష్టాలు- నష్టాలు- ఇతరత్రా వర్ణింప నలవికాని బాధలు అనుభవించవల్సి రావచ్చు. కాబట్టి బాగా ఆలోచించి జవాబివ్వమన్నారు. నేనయితే, నూటికి నూరు శాతం ఇష్టపూర్వకంగా భగవంతుని కార్యక్రమం - బాబా ఏమి ఆదేశిస్తే ఆ మాదిరిగా నిస్వార్థంగా చేయగలనని- నేను ఈ మేరకు బాబాకు హైదరాబాద్ సహవాస్ సమయంలో 1951 జూన్ 28 నాడే మాట ఇచ్చానని చెప్పాను.

నీవు నిజాయితీతో ఈ కార్యక్రమం చేపడితే భగవంతుడు తప్పక హర్షిస్తాడు. నీకు జయం కల్గుతుంది. లేదంటే పరిస్థితులు తీవ్రంగా వుంటాయని బాబా హెచ్చరించారు. నేను నిజాయితీతో చేయగలనని తిరిగి బాబాతో అన్నాను. అందుకు బాబా తన

కుడి చేతిని నా ముందుకు చాచారు. బాబావారి కుడి హస్తాన్ని నా రెండు చేతులతో నా దగ్గరగా తీసుకుని- నా కళ్ళకు అద్దుకుని ప్రేమతో ముద్దాడాను. బాబా ఇచ్చిన ఆదేశాలను మహా ప్రసాదంగా స్వీకరించాను. మార్చి 23 శ్రీరామనవమి. ఆ పవిత్ర దినాన, భగవంతుని కార్యక్రమం చేపట్టేలా- బాబా నాకు ఒక లెటర్ ఆఫ్ అథారిటీని టైపు చేసిన ఆంగ్ల పత్రిని నాకు ఇచ్చారు.

ఆ మాదిరిగా బాబా కార్యక్రమాల నిర్వహణకు హమీర్‌పూర్ జిల్లాలో నన్ను బాబా స్వయంగా నియమించారు. మార్చి 23న డూన్‌లో బాబా ప్రజాదర్శనం ఇచ్చారు. ఆ రోజు శ్రీరామనవమి- పర్వదినం నాకయితే శ్రీరాముని దర్శనం లభించినట్లైంది. శ్రీరాముని సమక్షంలో ఆయన ప్రసాదం స్వీకరించిన అనుభూతి కల్గింది.

బాబా వారిచ్చిన లేఖ - లెటర్ ఆఫ్ అథారిటీని హమీర్‌పూర్ జిల్లాలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుగా అందరికీ చదివి వినిపించాలని బాబా నన్ను ఆదేశించారు. నేను ఆ మాదిరిగానే చేశాను. దాంతో హమీర్‌పూర్ జిల్లాలో బాబా కార్యక్రమాల నిర్వహణ హెడ్‌గా - ఓ పెద్దగా - నన్ను నియమించినట్లు స్థానికులందరికీ తెలియవచ్చింది. 1953 మార్చి 24న బాబా తన కార్యక్రమాలు జిల్లాలో ఎలా చేపట్టాలో చాలా నిశితంగా వివరించారు. మండలి సభ్యులు ఏరుచ్- పెండూలు కూడా ఆ సమయంలో నాతో వున్నారు. నేను ఒప్పుకుని ఈ పనిని 100% చిత్తశుద్ధి నిజాయితీతో నిర్వహించకుంటే పరిణామాలు తీవ్రంగా వుంటాయని బాబా తిరిగి హెచ్చరించారు.

ఐతే, ఈ సమయంలోనే బాబాదాస్- హమీర్‌పూర్ డూన్‌లో వున్నారు. ఆయన బాబా ఆదేశాలు మేరకు మౌనంగా వున్నారు. కానీ మార్చి 24న బాబా దాస్ మౌనం విరమించి, బాబాతో మరాఠీలో ఏదో మాట్లాడారు. బాబా తీవ్ర ఆగ్రహంతో బాబాదాస్‌ను ఇకపై తన కార్యక్రమాల నిర్వహణ పట్ల ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. ఈ విషయాన్ని నాతో చాలా స్పష్టంగా చెబుతూ, హమీర్‌పూర్‌వాసులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయమన్నారు. మెహెర్‌బాబా నాకు లెటర్ ఆఫ్ అథారిటీని ఇవ్వడం పట్ల ఆతను ఈర్ష్యతో జీర్ణించుకోలేక పోయాడు.

## భగవంతుని కార్యక్రమం ప్రారంభం

బాబా ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీన బాబావారి కార్యక్రమం పనులు ప్రారంభించాను. సత్సంగ్ కార్యక్రమాల్లో బాబా గురించి తెలియజేసేలా ప్రసంగాలు చేయడం ఇప్పటికే మొదలుపెట్టాను. బాబావారిచ్చిన లెటర్ ఆఫ్ అథారిటీ కూడా చదవడం మొదలుపెట్టాను.





**బాబావారి ఆదేశానుసారం 1953 ఏప్రిల్ 16-30 తొలి దశ కార్యక్రమాలు చేపట్టాలి.**

సరిగ్గా ఈ సమయంలోనే స్వయంగా బాబావారి దగ్గర నుండి ఒక లేఖ వచ్చింది. బాబా అప్పుడు ముస్సోరీలో వున్నారు. బాబా ఆ లేఖను 1953 ఏప్రిల్ 12న రాసినట్లు వుంది. ఆ లేఖలో తాను నాకు అప్పగించిన పనిని 100% అమలు పరిచేలా కృషి చేయమని, తిరిగి స్పష్టం చేశారు. ఈ లేఖతో ఏదో ఉపద్రవం కాచుకుందని నేను ముందుగానే వూహించాను. అదేదో మీరూ పరిశీలించండి!!

ఏప్రిల్ 12న నా పెద్ద కుమార్తె మెహెర్ ప్రభ (12). చిన్న కూతురు మెహెరా శ్రీ యిద్దరూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెహెర్‌ప్రభకు విరోచనాలు, మెహెర్‌శ్రీకి చిన్న అమ్మవారు సోకింది. ఇంటి దగ్గర ఈ కష్ట సమయంలో నా భార్య తప్పించి మరొకరు లేరు. గత కొన్ని నెలలుగా ఇంట్లో తిండి గింజలు కూడా కరవు అవడంతో మా స్వగ్రామం మహేవాకు వారిని పంపాను. నేను స్థానికంగా వున్న బాబా ప్రేమికుల యిండ్లలో వుంటూ, వారి యిళ్ళలోనే తింటూ బాబా కార్యక్రమాలు చేసుకుంటున్నాను. 1953 ఏప్రిల్ 6న వారు తిరిగి వారు నా దగ్గరకు మహేవా నుండి హమీర్‌పూర్‌కు వచ్చారు.

బాబా ఆదేశానుసారం నా తొలి పర్యటన 15 రోజులపాటు 1953 ఏప్రిల్ 16 నుండి అనుకున్న రీతిలో, ముందుగా నిర్ణయించుకున్న బాబా కార్యక్రమాలులో పాల్గొనడానికై భర్వాసుమేర్‌పూర్ గ్రామాలకు బయల్దేరాను ఆ గ్రామాలు హమీర్‌పూర్ నుండి 10 కి.మీ. దూరంలో వున్నాయి. సైకిల్‌పైన బయల్దేరాను. ఆ మర్నాడు ఏప్రిల్ 17న సైకిల్‌పై కురానా అనే గ్రామం వెళ్ళాను. ఉదయం పూట కురానా. మధ్యాహ్నం రూలోకర్ గ్రామాలలో బాబావారి కార్యక్రమాలు చేపట్టి సాయంత్రానికి కల్లా హమీర్‌పూర్‌కు చేరుకున్నాను. అప్పటికే నా కుమార్తె మెహెర్ శ్రీ పరిస్థితి డబుల్ న్యుమోనియాతో తీవ్రంగా వుంది. పాపను జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. ఆ పాప దాదాపు మరణశయ్యపై వుంది. ఆ రాత్రంతా పాప ప్రక్కనే కూర్చున్నాను. బాబా ప్రార్థనలు చేస్తూవున్నాను. ఎలాగైనా ఆ పాపను ఈ సమస్యల నుంచి కాపాడమని బాబాను వేడుకున్నాను. వైద్యులు ఆక్సిజన్ పెట్టారు. కానీ పరిస్థితి చేజారి పోయింది. ఏప్రిల్ 18, ఉదయం 7 గంటల సమయంలో మెహెర్ శ్రీ తల ప్రక్కకు త్రిప్పేసింది. బాబా తొలిసారిగా హమీర్‌పూర్ పర్యటనలో మహేవా గ్రామంలో పాల్గొన్నప్పుడు, ఈ పాప గురించి అడుగుతూ **పాప వయస్సు ఎంత?** అని అడిగారు (1952 నవంబరు 22). నాటి బాబావారి ఆ మాటలు గుర్తుకొచ్చాయి. ఇదంతా ముందుగానే అవతారుని ప్రణాళిక అని అర్థమయింది. నేను ఆ రోజున, ముందుగా నిర్ణయించుకున్న గ్రామాలు మౌదహా, ఇంగోటాలకు వెళ్ళాలి.

ఆ గ్రామాలు హమీర్‌పూర్ నుండి సుమారు 20 కి.మీ. దూరంలో వున్నాయి. ఇంక సమయం వృధా చేయకుండా, మెహెర్‌శ్రీని జమునా నదీ తీరానికి తీసుకుకెళ్ళి, బాబా నామం జపిస్తూ జమునా నదీ సంగమం చేశాను. ఇంటికి తిరిగి వస్తూనే, ఇంగోటాకు పయనమయ్యాను.

భగవంతుడు ఎంతటి తీవ్ర పరీక్ష పెట్టాడో కదా! అనిపించింది.

ఈ సమయంలో నా భార్య సుధాదేవి సహకారం నేను మరువ లేనిది. ఆమె కూడా అనారోగ్యంతో వుంది. తన కూతురు అకాల మరణంతో అవాక్కయింది. ఆమెకూ ఇదో గొప్ప షాక్. మిగిలిన పిల్లలందరూ చిన్నవారే. వాళ్ళ పాలనా పోషణా చూసుకుంటూ అధైర్యపడొద్దని నాకు ధైర్యం చెప్పి– బాబా కార్యక్రమాలలో విజయం సాధించాలని– నన్ను ప్రోత్సహించింది.ఇది మనకు పరీక్షా సమయం. ఈ పరీక్షలో మీరు నెగ్గాలి! అంటూ నాకు ధైర్యం చెప్పిందామె.

అలాగే నేను ఇంగోటా వెళ్ళాను. ఆ తర్వాత మౌధా గ్రామం వెళ్ళి బాబా కార్యక్రమాలు నిర్వహించాను. మౌధా గ్రామంలో స్థానిక జూనియర్ కళాశాల విద్యార్ధులతో బాబా గురించి చెప్పాను. ఐతే, నేను చెప్పిన దానికంతా వ్యతిరేకంగా ఆ కాలేజీ ప్రిన్స్‌పాల్ స్టూడెంట్స్‌తో మాట్లాడాడు. ఇదంతా కూడా దివ్య ప్రణాళికలో భాగమని మిన్నకున్నాను. ఏప్రిల్ 19న సిసోలార్ గ్రామం వెళ్ళాను. తిరుగుప్రయాణం చాలా దుర్లభమైంది. పెద్ద వాన పట్టుకుంది. మహా వృక్షాలు సయితం నేల కూలాయి. బస్సులు– లారీలు కదలలేదు. ఎలాగో చస్తూ– బతుకుతూ అన్నట్లు – బురద నేలలో నడుచుకుంటూ– ట్రక్కుల్లో లారీల్లో వీలైనంత మేరకు ప్రయాణించి అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో హమీర్‌పూర్‌కు చేరాను. పెను తుఫాను సమయంలో ఇంత పొద్దుపోయాక, రావడమెందుకు. ఏదైనా ప్రమాదం జరిగితేనో? అని నా భార్య వాపోయింది.

ఇందుకు నా దగ్గర జవాబు వుంది. ఎందుకు అంత శ్రమతో కూడిన ప్రయాణం చేశానంటే, ఆ మర్నాడు నుంచి హమీర్‌పూర్ జిల్లాలోని మారు మూల దూర ప్రాంతాల్లో వున్న కుగ్రామాలకు వెళ్తున్నాను. ఏప్రిల్ నెలాఖరు దాకా హమీర్‌పూర్‌కు రాలేను. అందుకని, నా భార్యకు ఓదార్పుగా రాత్రికి రాత్రే వచ్చానని చెప్పాను. ఆమె ఆరోగ్యం సరిగ్గా లేదు. బిడ్డను కోల్పోయి బాధతో వున్న భార్యను వదలి, 1953 ఏప్రిల్ 20 నుండి 30 దాకా బాబా కార్యక్రమాలు చేపట్టడం కోసం హమీర్‌పూర్ నుండి బయలుదేరాను.

మే ఒకటో తేదీన ఉదయం 11 గంటలకు హమీర్‌పూర్‌కు తిరిగి వచ్చాను. ఆ రోజే





నా భార్య జిల్లా ఆసుపత్రి నుండి డిశ్చార్జయి– ఇంటికి వచ్చిందని తెలిసింది. ఏప్రిల్ 20న ఉన్నఫళంగా ఆమె సీరియస్ అయితే నా స్నేహితులు ఆమెని ఆసుపత్రిలో చేర్పించారని తెలిసింది. ఈ సమయంలో నా కుమార్తె మెహెర్ ప్రభ (12) ఆమెతో పాటు వుంటూ – ఇంట్లో వున్న యితర చిన్న పిల్లల బాగోగులు చూసుకుంది.

ఈ విషయాలు ఏమీ నాకు తెలియజేయలేదు. ఆ మాదిరిగా బాబావారి కార్యక్రమాలు ఏప్రిల్ 16 నుండి 30 దాకా– ఎన్ని కష్టాలు ఎదురయినా సలక్షణంగా ముగించాను.

ఆ దరిమలా, బాబా సమక్షంలో ఉండేలాగా 1953 జూలై 14 కల్లా డెహ్రాడూన్‌కు రమ్మనమని బాబా నుండి లేఖ వచ్చింది. ఆ మేరకు నేను డూన్ వెళ్ళాను.

బాబా తన పనిని 1953 డిశంబరు దాకా 100% విజయం సాధించేలాగా కొనసాగించమని ఆదేశించారు. అలాగే ఇప్పటిదాకా నేను చేపట్టిన కార్యక్రమాల వివరాలతో కూడిన నివేదిక ఆ మర్నాడు ఉదయానికల్లా ఇవ్వమన్నారు. నేను ఆ మాదిరిగా హమీర్‌పూర్‌లో అప్పటిదాకా నేను చేపట్టిన బాబా కార్యక్రమాల వివరాలు బాబాకు నివేదించాను. బాబా చాలా సంతోషించి, ఇదేమాదిరిగా డిశంబరు దాకా కొనసాగించమని కోరారు.

1953 నవంబరు తర్వాత మనలో చాలా మందికి చాలా మార్పులు వస్తాయని బాబా సూచించారు. ఆ మర్నాడు ఉదయం అంటే జూలై 16న మాతో మాట్లాడుతూ, హమీర్‌పూర్, పూనే, ముంబాయి, ఆంధ్రాలలో తన ద్వితీయ పర్యటన కార్యక్రమం డిశంబరు 1953 నుండి చేపట్టనున్నానని ప్రకటించారు. ఆ దరిమలా నన్ను మెహెర్‌చాలీసాను పఠించమన్నారు. అది విని ఎప్పటిలా బాబా చాలా సంతోషించారు. చాలీసా నా మనస్సు హత్తుకుందని నన్ను అభినందించారు. – **సశేషం**

# వివాహం

శ్రీమతి కొంకిమల్ల రత్నమాణిక్యం శ్రీ హనుమంతరావు గార్ల పుత్రుక చి॥ల॥సౌ॥ సహన శ్రీ వివాహము చి॥ ప్రశాంత్ కుమార్‌తో నోమా కళ్యాణ మండపం, మల్లాపూర్, హైదరాబాద్‌లో 28.11.2010, ఆదివారం ఉదయం గం॥12.45 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## చింతా త్రయం

విజయవాడ బాబా ప్రేమికులు, చింతా త్రయం- శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావు, శ్రీ మాణిక్యాలరావు ఈ ముగ్గురూ మెహెరాజాద్‌కు బాబా అనుమతితో **1969 జనవరి ఒకటో తేదీన** వెళ్ళారు. మెహెర్‌బాబాను దర్శించుకున్నారు. మెహెర్‌బాబా చక్రాలకుర్చీలో మండలిహాలులోకి ఉదయం సరిగ్గా 9 గంటలకు వచ్చారు. విజయవాడలో బాబా నామవ్యాప్తిలో ఈ భక్తత్రయం చేస్తున్న పనిని బాబా ప్రశంశించారు. అలా అంటూనే "సమయం దగ్గరపడింది. నేడు నన్ను కల్సిన మీ ముగ్గురూ ఎంతో ధన్యులు. మీరు అదృష్టవంతులని బాబా అన్నారు.

"The time is near. How lucky you are that I am meeting you three". అని సంజ్ఞలతో బాబా అన్నారు.

మాణిక్యాలరావు గారి ఆరోగ్యం గురించి, ఆయన కుటుంబ సభ్యుల గురించి ప్రత్యేకంగా బాబా అడిగి తెలుసుకున్నారు. మెహెర్‌బాబా సమక్షంలో ఈ బెజవాడ భక్తులు ముగ్గురూ సుమారు అరగంటసేపు పైగా జనవరి 1న గడిపారు.

ఇలాగే చాలామంది బాబా భక్తులు బాబాని దర్శించుకోవాలని అనుమతి కోరితే 1969 ఏప్రిల్ తరువాత పూనేకు తప్పక రమ్మనమని కబురు పంపారు.

I will not be in seclusion then అనీ బాబా అన్నారు.

### ముంబాయి నుంచి ప్రచురించే ఒక ప్రముఖ దినపత్రిక 1969 ఫిబ్రవరి 11న ఇలా ప్రచురించింది.

**Torrential rains Flood mecca mosque for the first time in History**

చరిత్రలోనే తొలిసారిగా, పెద్ద ఎత్తున వచ్చిన వరదల కారణంగా - మక్కాలోని కాబా ప్రాంగణం రెండు మీటర్ల ఎత్తున వరద నీటితో మునిగింది. ఈ వరద నీటితో పాటు వచ్చిన మట్టితో - మసీదులోని పాలరాతినేల బురద మయమయింది. ఈ పేరుకు పోయిన బురద మట్టిని తొలిగించి శుభ్రం చేయడానికి , వేలాది మంది ముస్లిం పనివారు పదిరోజులు శ్రమించారు. చుట్టూతా కొండలతోగల మక్కాప్రాంతంలో సౌదీ సముద్ర తీరాన వచ్చిన పెనుతుఫాను వల్ల గతం వారం వరదలు వచ్చాయి. 1969 జనవరి 31, నుంచి 1969 ఫిబ్రవరి 7, మధ్యకాలంలోనే మక్కాలోని కాబా ప్రాంగణం శుభ్రం చేయడం జరిగింది. ఇది గమనార్హం.





# సాధు క్రిష్టయన్ లీక్

## SADHU CHRISTIAN LEIK

లీక్ (58). ఈయన గారొక రష్యన్ బాబా ప్రేమికుడు. రష్యాలోని ఎస్టోనియా ప్రాంతంలో నివసించేవాడతను. ఇంతకీ విశేషం ఏమంటే, అతి చిన్న వయస్సులోనే స్వల్ప అస్వస్థతతో బాబా సమక్షంలో ఈతను మరణించాడు. కాగా, ఈతని సమాధి ఎగువ మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా స్వయంగా ఏర్పాటు చేయించారు. బాబా వారి సమాధికి సుమారు నూరు అడుగుల దూరంలో లీక్ మహాశయుని సమాధి వుంది.

ఎగువ మెహెరాబాద్ కొండపైన బాబా పురుష మండలికి చెందిన సమాధులనే అనుమంతించ లేదు. అలాంటిది. సాధు క్రిష్టియన్ - లీక్ సమాధిని ఎగువ మెహెరాబాద్‌లో అవతారుడే ఏర్పాటు చేయడం ఓ అరుదైన విషయం. ఇదిలా వుంటే ఈతని గురించి మరిన్ని వివరాలు **In the company of Avatar Meher Baba** గ్రంథంలో - తన స్వీయానుభావాలలో బాబా ప్రేమికులు శ్రీ ఎం.ఆర్.ధాకే ఫాల్కర్, అహ్మద్‌నగర్- సాధు లీక్ గురించి తన పరిచయాన్ని చక్కగా వివరించారు.

కొద్దికాలంపాటు బాబా **"టోకా"** అనే ప్రాంతంలో ఆశ్రమం నిర్వహించారన్న సంగతి బాబా ప్రేమికులకు మెహెర్‌బాబా పాఠకులందరికీ తెలుసుకదా !! ఆ సందర్భంలో రష్యన్ దేశీయుడైన లీక్ కూడా ఓ రోజున వచ్చి బాబా దర్శనం చేసుకున్నాడు. తాను భగవదన్వేషణలో భాగంగా, యూరోప్ దేశమంతా ప్రయాణించానని, చివరకు భారతదేశంలో ఆధ్యాత్మికతకు ఆలవాలమని తెలుసుకుని మన దేశానికి వచ్చానని లీక్ బాబాతో చెప్పాడు. మనదేశంలో గల అనేక ఆధ్యాత్మిక సంస్థలను, జిజ్ఞాసువులను కలిసానని చెప్పాడు. ఆ దరిమలా రామక్రిష్ణ మిషన్‌ను చేరి సన్యాసం పుచ్చుకున్నానని చెప్పాడు. ఆ తర్వాత- ఆధ్యాత్మిక గురువు, సద్గురువైన మెహెర్‌బాబా గురించి తెలుసుకుని, రామక్రిష్ణ మిషన్‌ను వదలి, మెహెరాబాద్‌కు వచ్చానని, అక్కడివారు మెహెర్‌బాబా టోకా ఆశ్రమంలో వుంటున్నారని, అడ్రస్సు చెప్పగా తానిప్పుడు ఇక్కడకు వచ్చానని, తన గురించి క్లుప్తంగా చెప్పాడు లీక్.

లీక్ ఎత్తుగా, ఎర్రగా చాలా అందగాడుగా వున్నాడు. నున్నగా గడ్డం గీసుకుని, ఒంటిపై కాషాయ వస్త్రాలు, కాళ్ళకు పాముకోళ్ళు - ధరించి వున్నాడు.

పోస్టుకార్డుపై ఏబది పంక్తులు చిన్నవి, అందమైన అక్షరాలతో రాయగలనని ఆతను తన గురించి ఓ ప్రత్యేకతగా చెప్పాడు. ఆధ్యాత్మిక మార్గాన్వేషణలో మెహెర్‌బాబా చెంతకు తాను వచ్చానని, - ఇందుకు తనకు తగిన దిశానిర్దేశం, మార్గదర్శకత్వం మెహెర్‌బాబా

కల్పించాలని వేడుకున్నాడు. అయితే, "Have patience, you will get it" "ఓపిక పట్టు నీకు తప్పక ఆధ్యాత్మిక ప్రగతి లభిస్తుందని" మెహెర్‌బాబా హామీ ఇచ్చారు.

టోకా ఆశ్రమంలో 'లీక్‌కు' వసతి కల్పించారు. ఆ మర్నాడు బాబా సమక్షంలోకి వస్తూనే, ఆనంద డోలికలతో నాట్యం చేస్తూ తాను భగవదానందం అనుభవిస్తున్నానని, ఇంతకాలంగా తాను ఆశించింది తనకిక్కడ లభించిందని గట్టిగా కేకలు వేశాడు. దగ్గర్లోని బాబా ప్రేమికులందర్నీ ప్రేమతో ఆలింగనం చేసుకున్నాడు. బాబా దగ్గర కొద్ది సేపు కూర్చున్నాడు. బాబా ఆతడిని ఉద్దేశించి నేనొక పని అప్పగిస్తాను. అదేమంటే, నీవు ఇక్కడ్నుంచి నేరుగా చెన్నై వెళ్ళు. చెన్నై నుండి కాలినడకన తమిళనాడు – కేరళ ప్రాంతాలలో స్థానిక ప్రజలను కలుసుకుని, నా నామవ్యాప్తికి కృషి చేయమని, ఓ ఆరునెలల పాటు ఆ ప్రాంతంలో పర్యటించి తిరిగి మెహెరాబాద్‌కు రమ్మనమని ఆదేశించారు.

బాబావారి ఆదేశానుసారం, సంతోషంగా బాబా సందేశాలను, నామ వ్యాప్తికి చెన్నై చేరి కాలినడకన విస్తృతంగా ఆరు నెలలు అక్కడ పర్యటించి తిరిగి మెహెరాబాద్‌కు వచ్చాడు. ఐతే, ఎంతో ఆరోగ్యంగా ఆనందంగా ఉండే లీక్ ఎలాగో స్వల్ప అస్వస్థతకు గురయ్యి, బాబా సమక్షంలోనే తనువు చాలించాడు. ఆతని సమాధిని మెహెరాబాద్ ఎగువ ప్రాంతంలో బాబా సమాధికి చెంతలో– సుమారు నూరు అడుగుల దూరంలో నిర్మించారు. ఇదంతా బాబా వారి ఆదేశానుసారం జరిగింది.

ఇంతకీ ఈతని పేరుకు సంబందించిన విశేషత గురించి ఆతను ఇలా చెప్పాడు. భగవదన్వేషణలో భాగంగా **'సాధువు'గా మారి**, తన పేరుకు ముందు **'సాధు'** అని పేరు పెట్టుకున్నానన్నాడు. క్రిష్టియన్ మతస్థుడిని కాబట్టి తన పేరు లీక్‌కు ముందు **సాధు- క్రిష్టియన్- లీక్**- అని వ్యావహారికంలో పిలిపించుకున్నాడన్నాడు– లీక్ మహాశయుడు. ఈతని ప్రస్తావన లార్డ్ మెహెర్ న్యూ ఎడిషన్స్ వాల్యూం-**II** పేజి 814/815 లోనూ చూడవచ్చు.

**లీక్ ధన్యుడు.**

# గంగిరెడ్డి గారి కుమార్తెల వివాహం

**నిజామాబాద్‌కు సమీపంలోని కొండగట్టు గ్రామంలోగల బాబా సెంటర్‌లో శ్రీ గంగిరెడ్డి గారి కుమార్తె చి.ల.సౌ. ఝాన్సీ లక్ష్మి – చి. గణపతి వివాహం, ఆలాగే వారి రెండవ కుమార్తె చి.ల.సౌ. రాణి రుద్రమ్మ – చి. ఉదయ్ కుమార్‌ల వివాహం డిశంబరు 10 వ తేదీన ఉదయం 10 - 12 గంటల ప్రాంతంలో అవతారుడు ఆశించే విధంగా కేవలం బాబావారి ప్రార్థనలు, ఆరతితో నిరాడంబరంగా జరిగింది. బాబా ప్రేమికులు అనేకమంది హాజరయ్యారు.** ❀





# పత్రిక సభ్యత్వం

మెహెర్‌బాబా పత్రికకు 2008, 2009 నుండి వార్షిక సభ్యత్వం చెల్లించని వారి సంఖ్య అధికంగానే వుంది. అలాగే జీవిత సభ్యత్వంలో మొదటి విడతగా 2006-2008 ప్రాంతంలో రూ.500 చెల్లించి రెండవ విడత చెల్లించని వారి సంఖ్యా అధికంగానే వుంది. ఎటువంటి సభ్యత్వం చెల్లించనివారి చిరునామాలు 2011 ఫిబ్రవరి తర్వాత తొలగించాలని పత్రిక పంపుట నిలిపివేయాలని నిర్ణయించడమైనదిగా గమనించగలరు.

# విశాఖలో ఘనంగా గ్రామీణ సహవాస్

అక్టోబరు 31, ఆదివారం విశాఖపట్నంకు 78 కి.మీ.ల దూరంలో వున్న తట్టబంద గ్రామంలో విశాఖపట్నం అవతార్ మెహెర్ బాబా సెంటర్ ఆధ్వర్యంలో గ్రామీణ సహవాస్ జరిగింది. ఈ కార్యక్రమంలో 23 గ్రామాలనుండి ఎంపిక చేసిన పేద వృద్ధులకు 100 మందికి గ్రామ సర్పంచ్ రాజానర్సింహులు, స్థానిక స్వచ్ఛంద సేవకులు ఎం.టి. శర్మ, ఎస్.వి.రమణ, ప్రభావతి, మెహెర్ ప్రేమికుల సమిష్టి సహకారంతో దుపట్లు ఇచ్చి బాబాను పరిచయం చేయడమైనది. సహవాస్‌కు తుఫాన్ వర్షంలో కూడా మొత్తం 200 మంది హాజరై కార్యక్రమాన్ని ఘనంగా జయప్రదం చేసారు.

**-సి. హెచ్. విజయలక్ష్మి**

# మెహెర్ దర్శన్ ప్రతులు ఉచితం

హిందీలో భావూజీ రాసిన మెహెర్ దర్శన్‌ను, అవతారుని జీవిత చరిత్రను శ్రీ యం.వి. బి. ఐ. ఆర్. శర్మ, ఖమ్మం సెంటర్, అధ్యక్షులు తెలుగులో అనువదించారు. వెయ్యి పుటలు గల ఈ గ్రంధాన్ని మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు శ్రీ దశిక ప్రసాదరావు, హైదరాబాద్ జనవరి 2000 సంవత్సరంలో ప్రచురించారు. అమరతిథి, బాబావారి జన్మదినోత్సవాల సందర్భంగా, ప్రతి బాబా సెంటర్ పరిధిలో గల గ్రంధాలయాలు, ఆశ్రమ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, బాబా సెంటర్లు, తదితర ఆసక్తి గల బాబా ప్రేమికులకు ఉచితంగా అందజేయాలని నిర్ణయించినట్లు శ్రీమతి దశిక నిర్మలా దేవి నిర్ణయించారు.

**ఈ పుస్తకాలను పోస్టులో పంపడం కష్టం. పుస్తకాలు కోరువారు శ్రీ రాజగోపాల్, హైదరాబాద్, ఫోన్. 040- 65699611 లేదా 9866075844 ముందుగా సంప్రదించవల్సిందిగా మనవి. దయచేసి సహకరించగలరు.**

# వారణాశిలో నవజీవన సహవాస్

**2010 నవంబరు 14,15 తేదీలలో**

**(పి.యస్.కె. శర్మ)**

పవిత్ర గంగా నదీ తీరాన గల వారణాశి పట్టణంలో 2010 నవంబరు 14,15 తేదిలలో రెండ్రోజులపాటు నవజీవన సహవాస్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సుమారు 500 మందికి పైగా బాబా ప్రేమికులు పలు ప్రాంతాల నుండి విచ్చేశారు. తెలుగువారు 108 మంది హాజరు కావడం ఓ విశేషం. 1949లో మెహెర్‌బాబా చేపట్టిన నవజీవనం (New life) లో భాగంగా వారణాశి సారనాథ్ పట్టణాలను సందర్శించారు. డా॥ నాథ్ ఇమ్లీ వారింట బాబా భిక్ష తీసుకున్నారు. ఆ ఇంట బాబా బస చేశారు. ఇదంతా జరిగి సుమారు ఆరు దశాబ్దాలు పైబడింది. కాగా, ఆనాటి మధురస్మృతులు గుర్తుచేసుకునేలా తెలుగువాడైన డా॥ నరేంద్ర ప్రసాద్ తదితరులు వారణాశి వెళ్ళి- అక్కడ స్థానికులను విచారించారు. స్థానికంగా రెండ్రోజుల ప్రేమిక సహవాస్ ఏర్పాటుకు తగిన కృషి చేశారు. ఈ సహవాస్‌కు ముఖ్య అతిథిగా మెహెరాబాద్ నుండి బాబా ట్రస్టీ సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ విచ్చేశారు. ఆనాడు నవజీవనంలో భాగంగా మెహెర్‌బాబాకు ఆతిథ్యమిచ్చిన డా॥ నాథ్ కుటుంబీకులకు బాబా పరివారంతో పరిచయాలు బొత్తిగా లేవని తెలిసింది. ఎంతో మహత్తర కార్యక్రమం నెరిపిన ఈ పవిత్ర పుణ్యక్షేత్ర పట్టణంలో బాబా సెంటర్ కూడా లేకుండింది. ఆ లోటును తీర్చేలా నేటి సహవాస్ ఎంతగానో తోడ్పడిందని చెప్పొచ్చు. అంతేకాదు, బాబా బస చేసిన డా॥ నాథ్ గారి బంగళా ప్రాంగణంలో నేడు **చంద్ర టవర్స్** అనే బహుళంతస్థుల భవన ప్రాంగణం ఏర్పాటయింది. బాబా ప్రేమికులు ఆ ప్రాంగణంలోనే అడుగుపెట్టి- అక్కడి స్థలాన్ని భక్తితో ప్రేమతో కళ్ల కద్దుకున్నారు. నవంబరు 14న మేమందరం బస చేసిన అమర్ బ్యాంక్వెట్ హాలు నుండి డా॥ నాథ్ బంగళా వరకూ ఊరేగింపుగా వెళ్ళాం. బాబా ఇక్కడ బస చేసినట్లు తెలిపే శిలా ఫలకాన్ని,

**AVATAR MEHER BABA IN THE NEW LIFE SANCTIFIED Dr.NATH's PREMISES ON 24TH & 25TH NOV. 1949 BY TAKING BIKSHA (ALMS)** అని ప్రస్తుతం ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఆ రోజు ఉదయం 10 గంటలకు సహవాస్ నిర్వహించారు. పలు సెంటర్ల నుండి విచ్చేసిన బాబా ప్రేమికులు చక్కని బాబా భజనలు, సంకీర్తనలు ఆలాపించారు.





వారణాశిలో వుంటున్న శ్రీ శైలేంద్ర సహాయ్ బాబా ప్రేమికులను ఉద్దేశించి ప్రసంగించారు. అన్ని అవతారాలకాలాలలో ఆయా అవతార పురుషులు- వారణాశి సందర్శించారని శ్రీశైలేంద్ర సహాయ్ అన్నారు.

వారణాశి అత్యంత పుణ్య పవిత్ర ప్రదేశం. ఆ కారణంగానే యిక్కడ ఎన్నడూ భూకంపాలు, వరదలూ రాలేదని ఆయన గుర్తుచేశారు. శ్రీ సహాయ్ తాను మెహెర్‌బాబాను పూనేలో జరిగిన తూర్పు పశ్చిమ సహవాస్‌లో తొలిసారిగా దర్శించుకున్నానని అన్నారు. ఆ సమయంలో నీ కోరికలను కాదు కానీ...ఆపదలో అవసరాలకు నేను నీ వెంటే ఉంటానన్న బాబావారి సందేశం నా మదిలో మెదిలింది. అంతక్రితం వారణాశిలో శివలింగ దర్శన సమయంలో - ఈ శివలింగం తాకడం వల్ల నా కోర్కెలు ఏమైనా తీరతాయా ? అనే మీమాంశ నాకు కల్గింది. అది జరిగి చాలా కాలమే అయింది. ఆ తర్వాత పూనేలో గురుప్రసాద్‌లో బాబా దర్శన సమయంలో మనల్ని అందరినీ బాగా ఎరిగిన అవతారుడు- నన్ను చూడగానే- ఆ విషయాన్నే ప్రస్తావించినట్లు- నా మనస్సు సమాధానం చెప్పింది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన మెహెర్‌నాథ్ కల్చూరీ ప్రసంగిస్తూ- ఇక్కడ ప్రస్తుతం బాబా సెంటర్ లేదు. మెహెరాబాద్‌లోని బాబా సమాధికి, ముఖ్యంగా అమరతిథికి వచ్చే ప్రేమికులూ బొత్తిగా లేరు. డా॥ నాథ్ కుటుంబీకులకు బాబా పరివారంతో సంబంధ బాంధవ్యాలు పూర్తిగా తెగిపోయాయి. ఇదిగో ఈ సహవాస్‌తో, ఆ పురాతన సంబంధాన్ని నేడు బలపరిచినట్లైంది. ఈ మాయామయ ప్రపంచం కాలికి తొడుక్కునే చెప్పులతో సమానం. అలాగే తలపై పెట్టుకునే టోపీలాంటివాడు భగవంతుడు. మనల్ని అన్ని వేళలా భగవంతుడు వెన్నంటి వుంటాడు. ఎంత ఖరీదైన చెప్పులనైనా తలమీద పెట్టుకుంటామా? ఏబది రూపాయలే కదా అని టోపీని కాళ్లకు ధరిస్తామా? అని ప్రశ్నిస్తూ, మాయను వదలి, భగవంతుడిని సర్వదా స్మరించాలని మెహెర్‌నాథ్ అన్నారు. డా॥ నాథ్ గారి కుమార్తె- డా॥ నళిని నాథ్ ప్రస్తుతం వారణాశిలో వుంటున్నారు. ఆమెనే డా॥ నాథ్ వంశానికి వారసురాలు కూడా. ఆమె మాట్లాడుతూ మెహెర్‌బాబా మా ఇంటికి వచ్చినప్పుడు నేను చాలా చిన్న పిల్లని. ఇటీవల ఒక సందర్భంలో పూనే వెళ్ళి తిరుగు ప్రయాణంలో మెహెరాబాద్‌లోని బాబా సమాధిని దర్శించుకున్నామన్నారు. తిరిగి వస్తుంటే, మా కారు డ్రైవరు- అమ్మా 1949లో మెహెర్‌బాబా మనింటికి వచ్చారు అని ఆ వివరాలన్నీ చెబుతుంటే నేనూ నిర్ఘాంత పోయానన్నారు. నవంబరు 15న సారనాథ్ నుండి శివపురం వరకూ 12 కి.మీ. పొడవున ఆజంఘాట్- లక్నో హైవే పై పాదయాత్ర చేశాం. డా॥ నరేంద్రప్రసాద్ వందన సమర్పణతో రెండ్రోజుల సహవాస్ ముగిసింది. ❀

# మెహెర్ గానమంజరి

**(వివేకి)**




శ్రీ సి.వై.చింతామణి విజయనగరం రూపొందించిన మెహెర్ గాన మంజరి ఆడియో/విజువల్ సి.డిని అక్టోబర్ 23న అనంతపురం బాబా సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రేమిక సహవాస్‌లో విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ బండారు చిట్టిబాబు ఈ సిడిలకు సంగీత దర్శకత్వం వహించారు. సుమారు 11 పాటలతో రూపొందించిన ఈ సిడిలను ఆంధ్ర మెహెర్‌బాబా సెంటర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. సిడి ప్రతి ఒక్కొక్కటి రూ.80/- గా నిర్ణయించారు.

సిడిల చిత్రీకరణ ఆధునిక రీతిలో చక్కగా రూపొందించారు. సుమారు ఒకటిన్నర గంటల నిడివిగల ఈ సిడిలో అవతారుని చలన చిత్రాలలోని పలు అంశాలను పొందుపరిచారు. చక్కని సంగీత భరిత గాత్రమాధుర్యాన్ని ఆస్వాదిస్తూ, సిడిలను వీక్షించే వీలుంది. మెహెర్‌బాబా వారి ఆంధ్రా పర్యటనలోని అంశాలు, పూనా గురుప్రసాద్ ప్రజాదర్శన భాగాలు, బాబా తన ప్రేమికులు- మండలి వారితో సంభాషణలూ- ఇలా పలు అంశాలను ఈ సిడిలలో చూడగల్గుతాం. పాటల ఎంపికలో, అవతారుని చిత్రాల చిత్రీకరణలో, సంగీతం, సాహిత్యం సమపాళ్ళలో రంగరించిన పాటల రికార్డింగ్‌లో శ్రీ చింతామణి అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పాలి.

పాటలు వీనుల విందుగా వున్నాయి. చక్కని సిడిలను రూపొందించిన శ్రీ చింతామణి అభినందనీయులు. ప్రతి ఒక్కరి ఇంట్లో తప్పక ఉండవల్సిన ఈ సిడిలు కావల్సినవారు శ్రీ సి.వై. చింతామణి, 70 శ్రీనివాసనగర్, సన్ స్కూల్ వెనుక, విజయనగరం - 535 002, సెల్-94419-09847- సంప్రదించగలరు. ఎంతో శ్రమతో చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు - ఎవరికోసమైతే చేపట్టారో- వారందరూ సమిష్టిగా ముందుకు వస్తే- నిర్వాహకులు వారు పడిన శ్రమనంతా మరచి పోతారు. ఆనందిస్తారు. వారిని ప్రోత్సహించినట్లూ అవుతుంది. ❀





క్రొత్త పుస్తకాలు

# మెహెర్‌ప్రభువుకు హృదయాంజలి-5

శ్రీమతి మోటమర్రి శివనాగేశ్వరి ప్రసాద్, హైదరాబాద్ రచించిన అవతార్ మెహెర్‌బాబా కీర్తనల చిన్న పుస్తకాన్ని హైదరాబాద్‌లోని జూబ్లి బాబా సెంటర్‌లో 2010 నవంబరు 14న ఆవిష్కరించారు. శ్రీమతి శివనాగేశ్వరి 33 కీర్తనలను రచించగా, శ్రీమతి కె.వసంత, శ్రీమతి కె. పద్మలత చక్కని స్వరకల్పన చేశారు. అవతారుని కీర్తనలతో పాటు మెహెర్‌బాబా గురించి క్లుప్తంగా తెలియజేసేలా ఆయన జీవిత చరిత్ర, బాబా సందేశాలు ప్రార్థనలు, ఆరతి - ఈ చిన్న పుస్తకంలో ప్రచురించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఒక చక్కని పాటల పుస్తకాన్ని శ్రీమతి శివనాగేశ్వరి ప్రచురిస్తున్నారు. పుస్తక ప్రతి వెల రూ.10/- ఈ పుస్తకాలు అమ్మగా వచ్చే నగదును జూబ్లీ బాబా సెంటర్‌కు ఆమె విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రతులకు కోఠి బాబా సెంటర్‌లోనూ, అలాగే, శ్రీమతి శివనాగేశ్వరి, 8-3-976/24, "రాఘువ" శాలివాహన నగర్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500 073.ఫోన్-9491873407 సంప్రదించగలరు.

# మెహెర్‌బాబా పెరల్స్




మెహెర్‌బాబా ఆణిముత్యాలు శీర్షికతో సుమారు 200 పేజీలు పైగా గల పుస్తకానొకదాన్ని శ్రీ బి.క్రిష్ణయ్య హైదరాబాద్ సంకలం చేశారు. అవతారుడు పలు సందర్భాలలో ఇచ్చిన అనేక సందేశాలను సేకరించి, కూర్చి, ఒక పుస్తకంలాగా బాబా ప్రేమికులందరికీ అందుబాటులో ఉంచాలనే చక్కని ప్రయత్నం శ్రీ బి.క్రిష్ణయ్య చేశారు. లార్డ్ మెహెర్‌లోని పలు సందర్భాలలో మెహెర్‌బాబా చెప్పిన అనేక సందేశాలను, మరి ఇతర గ్రంధాలలో వున్న ముఖ్యమైన బాబా సందేశాలను ఈ ప్రచురణలో పొందుపరిచారు. ఐతే, ఈ సంకలనం జిరాక్స్ ప్రతులతో స్పైరల్ బైండింగ్ రూపంలో వుంది. ప్రతులకు, మరిన్ని వివరాలకు బి.క్రిష్ణయ్య-ఫోన్-040-27897163,9908210580 సంప్రదించగలరు. ❀



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

జూన్ 13వ తేదీన బాబావారు కొంచెం చిరాకుగా కనిపించారు. అబ్బబ్బ మీతో వేగ లేకపోతున్నా అన్నారు. ఆ మాట వింటూనే అందరూ అవాక్కయ్యారు. బాబావారికి కోపానికి కారణమేమిటో అనుకొన్నారు. పొరపాటున తప్పుచేసేమా ఏమిటీ అన్న మీమాంసలో పడ్డారు.

బాబావారి అసహనానికి ప్రకృతి కూడా బెదిరినట్లు వుంది. ఒక్కసారి నల్లని మేఘాలు కమ్ముకు వచ్చాయి విషాదఛాయలు అలముకొన్నాయి. ఇక్కడ టోకాలో ఏదో బాగా వుంటుందని వచ్చాను. కానీ ఇక్కడ ఏమీ బాగాలేదు. నేను వచ్చిన పని జరగటం లేదు అని బాబా తను చిరాకుకు కారణం వివరించారు. ఈ సాద్రా తీసేసి వో గోచీ గుడ్డతో వుంటాను. అన్నం మానేస్తాను. పాలు లేని టీ కాస్త త్రాగుతాను. రోజూ అన్నంత పని చేస్తాను. అంతే అన్నారు. అలా అనటమే కాదు. అన్నంత పనీ చేసారు. సాద్రా విప్పేశారు. చడ్డీ తప్ప బాబా వొంటి పైన మరో నూలు పోగు లేదు.

బాబావారు పచార్లు మొదలుపెట్టారు. ఇటునుంచి అటు, అటునుంచి ఇటు నడుస్తున్నారు. కాసేపు కూర్చుంటారు. అమ్మయ్య! బాబావారు కాస్తంత వోపిక తీసుకొంటారింక అని అనుకొనేలోపు మళ్ళీ పచార్లు మొదలు పెడుతున్నారు. వారి మొహంలో ఏదో మాటలకందని అశాంతి, అసహనం కన్పిస్తున్నాయి. బాబావారి ప్రవర్తన వింతగా కనిపించింది కొందరికి . బాబా ఆంతర్యం అంతుచిక్కలేదు. ఇంకొందరికి బాబావారు ఇందుకిలా ప్రవర్తిస్తున్నారన్న తర్జన భర్జన అందరి వంతూ అయింది. ఈ చిక్కుముడికి సమాధానం మర్నాడు దొరికింది.

ఆఘా ఆలీ తండ్రి, హజీ రావటంతో, ఆఘా వెళ్ళి పోవాల్సి వస్తుందని బాబావారు అంత చిరాకు చిరాకుగా కన్పించారని అందరూ అనుకొన్నారు. ఆఘా తండ్రి మెహెరాబాద్‌కి వచ్చి, కొడుకుని తీసుకుపోతానంటూ చేసిన రాద్ధాంతం పాఠకులకి గుర్తుంది కదూ! మళ్ళీ అలానే చేశాడు ఈసారీ. నా కొడుకుని మీ దగ్గర వుంచే ప్రసక్తి లేదన్నాడు. తీసుకుపోతాను వాడిని నాతో అన్నాడు. టోకా ఆశ్రమం గురించి, బాబా



మెహెర్‌బాబా డిశంబరు 2010

వారి గురించీ ఏదో పుకార్లు విన్నాడుట. 'నేను ఎంతగా బెంబేలు పడ్డానో మీకు తెలియదు అంటూ కోపంతో వూగి పోయాడు. ఇహ వొక్క క్షణం మా పిల్లాడు ఇక్కడ వుండటానికి వీలు లేదన్నాడు. నాతో వాడిని పంపితీరాల్సిందే అంటూ మంకు పట్టు పట్టాడు. హాజీని రావ్ సాహెబ్ బుజ్జగించాడు. నీ కొడుక్కి ఇక్కడేమీ లోటు లేదు. పుకార్లు నమ్మకు అని నచ్చ చెప్పాడు. రావ్ సాహెబ్ ఏమి చెప్పాడో, ఎలా చెప్పాడో తెలీదు కానీ, హాజీకి నమ్మకం మళ్ళీ కుదిరింది. సరే, మా పిల్లాడిని ఇక్కడే వుండనీయండి అన్నాడు. బాబాకి నమస్కరించి స్వంతవూరికి వెళ్ళి పోయాడు. అందరూ హమ్మయ్య అంటూ వూపిరి తీసుకొన్నారు. నిన్నటి నుంచి క్రమంగా నల్లని మేఘాలు మాయమయినాయి.

జూన్ 14న తేదీన బాబావారు స్కూల్లో ఏఏ పాఠాలు ఎంతసేపు చెప్పాలి, విరామం ఎప్పుడు, ఎంత సేపు ఇవ్వాలి నిర్ధారించారు. స్కూలు టైమ్ టేబుల్‌తో పాటు, మండలి వారికి కూడా రోజువారీ దిన చర్యని నిర్ధారించారు. బువాసాహెబ్‌ని మానేజరు చేశారు. ఇతగాడేమీ చెడ్డ వాడు కాదు. భయపడకండి. మనిషి మంచివాడే. మాట కొంచెం పెళుసు అన్నారు. బువాసాహెబ్ ధోరణి ఎలా వుంటుందో వివరించారు. అందరూ, అమ్మని అమ్మ అంటామా, బువా అలా కాదు. అమ్మని నాన్న భార్య అంటాడు. ఇతనిమాటల తీరు కొంచెం మనస్సు కష్టపెడుతుంది. అయితేనేం బువా ఎంతో విధేయుడు .నా మాట శిరసావహిస్తాడు, అని బాబా వారు అంటూంటే బువాసాహెబ్ తలవంచుకొని విధేయతకి మారు పేరులా కనిపించాడు. పెద్ద ఆదీ వచ్చాడా వేళ. ఆ రాత్రి టోకాలోనే వున్నాడు. మర్నాడు నగర్‌కి వాపసు వెళ్ళాడు .అతని తల్లి గుల్మాయి టోకాలో వున్న సంగతి పాఠకులకి తెలుసు కదా! తనుమాత్రం తండ్రి దగ్గర ఖుస్రూ క్వార్టర్లలో వుంటున్నాడు. బాబా వారి తరఫున ఉత్తరాలు వ్రాయడం, ఎవరైనా లేఖ వ్రాస్తే, బాబాని సంప్రదించి జవాబు పంపడం, ఆస్తి వ్యవహారాలు చూడటం ఇవీ పెద్ద ఆదీకి అప్పగించిన పని. బాబా శరీరం వదిలే వరకూ పెద్ద ఆదీ చేసిన పని ఇదే.

జూన్ 17వ తేదీ జొరాసుత్రుని జయంతి. ఆది దేవుని జన్మదినం. నాడు నేటి అవతారునికి ఆరతి ఇవ్వాలని స్త్రీ మండలి వువ్విళ్ళూరారు. వారి ఆంతర్యం తెలిసిన

ప్రభువు స్త్రీ మండలి గదికి వెళ్ళారు. వాళ్ళు మహదానంద పడ్డారు. ఆరతి పట్టారు. బాబా వారు రోజూ స్త్రీ మండలి గదికి వెళ్ళసాగారావేళ నుంచి. ఎందుకనో తెలుసా? పురుష మండలి వారికి మాదిరిగా, స్త్రీ మండలి వారికి కూడా బాబా కొన్ని నియమనిష్టలు పెట్టారు. మరి వాటిని వారు పాటించ వద్దూ. అందుకనే బాబావారు అక్కడికి రోజు వెళ్ళారు.

జొరాసుత్ర జయంతినాడు మరో విశేషం జరిగింది. బాబా వారి కుటీరానికీ టేబుల్ కాబిన్‌కీ మరుగు కోసమని గోడకట్టారు. ఇందువల్ల లాభం ఏమిటీ అంటే, క్యాబిన్ నుంచి కుటీరానికి వెళ్తున్నా, కుటీరం నుంచి క్యాబిన్‌కి వెళ్తున్నా, బాబావారు ఎవరకీ కనబడరు. కుటీరం బాబావారి మందిరం– పేరుకే. రాత్రి వేళల విశ్రామ గృహం అది అంటే సబబు.

1928లో బాబా నామం ఐరోపా ఖండంలో వినిపించింది. బాబా సందేశం బాగా వ్యాపించింది. నేల నాలుగు చెరగులా కాకపోయినా, కొన్ని వర్గాల్లో మాత్రం బాబా నామం సందేశం బాగా ప్రాకాయి. పోలెండ్ రాజధాని వార్సాలో కొంతమంది బాబా ఆధ్యాత్మిక సందేశవ్యాప్తికి పూనుకొన్నారు.

జూన్ 16వ తేదీన వీరంతా సమావేశమై, బాబా సందేశవ్యాప్తికి ఏమి చేయాలా అని చర్చించారు. వో సంఘం పెట్టి, తద్వారా ముందుకు నడుద్దాము అని తీర్మానించారు. ఈ సంగతిని బాబాకి తెలియజేశారు. శ్రీ మెహెర్‌బాబా మెహెరాశ్రమం, అన్న చిన్న పుస్తకంలో పేర్కొన్న ఆధ్యాత్మిక వాదం ప్రచారం చేయాలను కొంటున్నాము అని వారు తమ లేఖలో వ్రాశారు. “ఇది శుభ సూచకం అన్నారు బాబా.

ఈ సమయంలో వో వెర్రి బాగులోడు వొకడు వచ్చాడు. టోకా నివాసిట. అది మధ్యాహ్న సమయం. బాబా ! మీ కోసం షెహనాయి వాయిస్తానన్నాడు. బాబా వారు అప్పుడు ఏం చేస్తున్నారు. ఖాళీగా లేరు. ఏదో పనిలో నిమగ్నమయి వున్నారు. అయినా సరే, ఆ వచ్చిన ఆగంతుకుడిని చిన్న బుచ్చటం ఎందుకు అనుకొన్నారో, ఏమో, సరే! వాయించు, వింటాను! అన్నారు. అలా అంటూనే మండలి వారికి తన మనోభావాన్ని కళ్ళతో చెప్పారు. ఇంతకీ ఏమి చెప్పి వుంటారు, పాఠకమహాశయా! మీకు తెలుసుకోవాలని వుందా! అయితే వినండి. “నాకున్న శతకోటి తలకాయ పోటుల్లో ఇప్పుడు ఇది ఇంకోటి. కానీ ఏం చేస్తాం. వీడి సంగీతం విందాం పట్టండి. పాపం.. కష్టాల్లో వున్నాడు... వాడూ నాలాగే!” ఆ వెర్రి బాగులోడికి ఇవేమీ పట్టలేదు. షెహనాయి పై తన ప్రతిభ చూపించాడు. ఆరున్నొక్క రాగం కాదు. కానీ, కాస్తంత గట్టిగా, చెవుల తుప్పు వొదిలేలా వాయించాడు. బాబాకేసి చూశాడు. నీ షెహనాయి నాదంతో నా వొళ్ళు పులకించింది





అన్నట్లు కన్పించారు బాబా. అతను వుప్పెంగి పోయాడు. మరింత రెచ్చి పోయాడు. షెహనాయి నాదం తారస్థాయికి వెళ్ళింది. ‘మీరు వొక్కరే నా కళని గుర్తించారు బాబా’, అన్నాడు తన్మయత్వంతో తరుచు వస్తాను బాబా. మీ మనోల్లాసం కోసం నా సంగీతం వినిపిస్తాను అన్నాడు. బాబా చిరునవ్వు నవ్వారు. అదే పదివెల వరహాల మూటగా స్వీకరించి ఇంటి దారి పట్టాడు . ఆ సంగీత విద్వాంసుడు కాస్తంత కనుమరుగయ్యాక, బాబా ఏమన్నారో తెలుసా? “చూశారా! అతని ఆనందం కోసం నేను ఎంత కష్టపడ్డానో”, అన్నారు. “నేను ఎప్పుడూ ఇంతే. ఎవరు నా దగ్గరకు వచ్చినా వాళ్ళ ఆనందం కోసం, సంతుష్ఠి కోసం, కాసేపు నా సంగతి ప్రక్కన పెడతాను. నాకు చేతినిండా పనివున్నా ఇంతే. ఏదో విషయంలో తల మునకలవుతున్నా సరే. నా దగ్గరకి వచ్చిన వారి ఆనందమే, నాకు ఆనందం, అన్నారు.

ఆ రాత్రి టోకా ఆశ్రమానికి వో అతిథి వచ్చాడు. అతను– బాబాకి ప్రియ మిత్రుడైన నౌసర్వాన్ సాథా. నెల రోజులయింది బాబాని చూసి నిన్ను విడిచి వుండలేనయా అంటూ నగర్ నుంచి కదిలి వచ్చాడు. రాత్రి బాబా వారి సమక్షంలో గడిపి, బాబా ప్రేమామృతంలో తేలి, ధన్యుడనైతినయ్యా బాబా అంటూ వాపసు వెళ్ళి పోయాడు ప్రొద్దుటే.

ఈవాళ్టికి నాలుగు రోజులుగా కేవలం చడ్డితోనే తిరుగుతున్నారు. జూన్ 17వ తేదీన స్త్రీ మండలి వారు బాబాకి కొత్త కఫ్నీ ఇచ్చారు. సిమెంట్ రంగులో బాగుంది చూడటానికి బాబావారికి నచ్చింది కూడా. కానీ ఎక్కవ సేపు వేసుకోలేదు కాస్సేపు వేసుకొని అబ్దుల్లా (చిట్టిబాబా) కి ఇచ్చారు. “నువ్వు వేసుకో” అన్నారు. తను ఎప్పటిలా తెల్లసాద్రా వేసుకొన్నారు. అంతే ఆవాళ్టి నుంచీ మళ్ళీ సాద్రాలోనే కనిపించారు.

బాబా వారిది వొత్తయిన జుట్టు. పొడువాటి వెంట్రుకలు. బాబా వారి జుట్టు దువ్వి జడలా వెయ్యాలనీ, కనీసం, జుట్టు ఎగిరిపోకుండా రిబ్బను కట్టాలనీ ఎవరకి వుండదు. స్త్రీ మండలి వారు అయితే నేను అంటే నేను అంటూ పోటీ పడసాగారు. బాబావారి జుట్టు దువ్వే అదృష్టం నాది అంటే నాది అన్నారు. ఈ సమస్యకి పరిష్కారం నేను చెప్తానన్నారు బాబా. ఏ రోజున ఎవరు నా జుట్టు దువ్వాలని లాటరీ తీద్దామన్నారు. అందరూ సరేనన్నారు. ఇలా రోజుకి వొకరు చొప్పున స్త్రీ మండలి అందరూ ఆ అదృష్టాన్ని పంచుకొన్నారు. అయితే ఈ ఏర్పాటు ఎక్కువ కాలం లేదు. ఎందుకనీ? ఎందుకంటే, ఈ పవిత్రమైన బాధ్యతని బాబావారు మెహెరాకి అప్పగించారు. మెహెరాకి ఇది ప్రత్యేక విధి అన్నారు. బాబాయే తన వూపిరిగా జీవించే మెహెరామాయి ఆనందానికి పట్ట పగ్గాలు లేవు. జూన్ 18వ తేదీన బాబావారు అబ్దుల్లా, గుస్తాద్, గుల్మాయిలకి గదులు కేటాయించారు. బాబావారి కుటీరానికి దగ్గరగా వున్నారు. గదులు ప్రేమాశ్రమ పిల్లలకి కొత్త టైమ్ టేబుల్ తయారు చేశారు. ఆవాళ మధ్యాహ్నం, మండలివారి కొత్త

బస నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నేల చదువును చేసారు. ఈ పనిలో బాబావారూ పాల్గొన్నారు. ఎగుడు దిగుడుగావున్న ఆ నేల చదునుకు రోడ్డు రోలరును తెప్పించారు. జాల్, బైదుల్ సహాయంలో బాబా వారు ఆరోలర్‌ని ముందుకీ వెనక్కి లాగారు. నేల చదను అయింది.

అప్పట్లో బాబావారు మండలికి వో మాట చెప్పారు. మీరు అందరూ స్నేహితుల్లాగా వుండండి. కానీ వొకరికొకరు పూసుకు తిరగ వద్దు అన్నారు. ఎందుకూ అంటే బాగా దగ్గరయితే, పక్షపాతం వస్తుంది. మిత్రుడి తప్పులు కప్పిపుచ్చాలనుకొంటారు. అవతారుని సాన్నిధ్యంలో తప్పుకదూ అలా చేయటం. పైకి పట్టీ పట్టనట్లున్నా ఫరవాలేదు. మనస్సులో ఆత్మీయభావం వుంటే చాలు అన్నారు. నిజమైన స్నేహ బంధం మీ అందరికి ఏర్పడాలన్నదే నా ఇచ్ఛ అన్నారు.

ఆ వేళ అంటే 18వ తేదీనాడు ఈ స్నేహం పేరు చెప్పి విష్ణుకి చివాట్లు పడ్డాయి చురకలతో పాటు వో హెచ్చరిక కూడా బాబా చేశారు. రుస్తుమ్‌ని నువ్వు సమర్థిస్తున్నావ్. ఏమైందనుకుని పాద్రి పెండూలు రుస్తుమ్‌కి వత్తాసు పలుకుతున్నారంటే అర్థం వుంది. వాళ్ళు ముగ్గురు పాత స్నేహితులు. వారి సంబంధం ఇప్పటిది కాదు. గత జన్మలో కూడా వాళ్ళు వొకరి నొకరు తెలుసు. నీకు అలా తెలుసా రుస్తుం తెలీదు కదా! మరి ఆ గోతిలో నువ్వెందుకు పడుతున్నావయ్యా విష్ణు, అని బాబా నిలదీస్తుంటే, పాపం, అతను నివ్వెరపోయాడు. ఏం చెప్పాలో తోచక తల దించుకు నిలబడ్డారు. అప్పుడు చెప్పారు బాబా. నిజమైన స్నేహం ఎలా వుండాలో 'నిజమైన స్నేహమంటే మిత్రుల లోపాలని కప్పిపుచ్చటం కాదు. స్నేహితుడి లోపాలని నిర్భయంగా చెపితే, తప్పు దిద్దుకొంటాడు. లోపాల నుంచి ముక్తి దొరుకుతుంది, అని పేర్కొన్నారు.

కాస్సేపయ్యాక మరో మాట చెప్పారు. ఆ మాట వింటున్నవారికి ఇక్కడ టోకాలో బాబావారు ఎక్కువ కాలం వుండరేమోననిపించింది. ఇంతకీ బాబా వారేమన్నారు. "టోకా బాగుంది. కానీ నాకెందుకో సంతోషంగా లేదు. బొంబాయిలో తాజ్‌మహల్ హోటలు సంగతి తెలుసు కదా. అక్కడ రాజ భోగాలుంటాయి. కమ్మని వంటకాలు నోరూరిస్తాయి మరి అంత అందమైన హోటల్‌లో బసచేస్తున్నప్పుడు కడుపు నెప్పివచ్చిందనుకోండి. అప్పుడు ఏమవుతుంది. ఆ వంటకాలు సంతోషం తెస్తాయా, వాటిని అనుభవించగలమా! అలానే ఇక్కడ అన్నీ అనువుగానే వున్నాయి. కానీ నా మనస్సుకి సంతోషంగా లేదు. ఆరోగ్యం కోసం స్థలం మార్పిస్తే బాగుంటుందని డాక్టరు చెప్తూంటారు తెలుసుగా. మీకు ఈ సలహా నా డాక్టరూ ఇస్తున్నాడు. మనస్సు సంతోషంగా లేదు. కాబట్టి స్థలం మార్చుమని చెప్తున్నాడు. అవి వివరించారు. **– సశేషం**





### ప్రత్యేక వ్యాసం

# అవతారుని 42వ అమరతిథి

## 2011 జనవరి 31



అవతార్ మెహెర్‌బాబా భౌతికంగా మన మధ్యన లేరు. కానీ, ఆయన తన భక్తులతో, ప్రేమికులతో నిత్య సహచరునిగా వున్నాడు. మెహెర్‌బాబాను ప్రేమించే వారికి, ఆయన్ని ఆరాధించే వారందరికీ ఆయన్ని పిలిస్తే ప్రతిక్షణం పలుకుతున్నాడు. మనస్సులో అనుకున్నదే తడవుగా ఆయన వారికి మరింత చేరువగా వుంటున్నాడు.

1969 జనవరి 31న మెహెర్‌బాబా తన భౌతికదేహ త్యాగం చేశారు.

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో, అహ్మద్‌నగర్– డోండ్ రహదారిలో గల మెహెరాబాద్‌లో, చిన్న కొండపైన, మెహెర్‌బాబా సమాధివుంది. ఈ సమాధిని 1920వ దశకంలోనే మెహెర్‌బాబా స్వీయ పర్యవేక్షణలో చాలా నిరాడంబరంగా నిర్మించారు.

2011 జనవరి 31న మెహెర్‌బాబా 42వ అమరతిథి వార్షికోత్సవాలు జరుగుతున్నాయి.

బాబా భక్తులు అధికసంఖ్యలో వీలున్న వారందరూ జనవరి 30 నాటికే మెహెరాబాద్‌లోగల బాబా సమాధి ప్రాంగణానికి చేరతారు. జనవరి 30,31 ఫిబ్రవరి 1వ తేదీలలో మూడు రోజులు, ప్రత్యేక అమరతిథి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు.

కాగా, రాష్ట్రంలో కూడా పలు ప్రాంతాలలో, మెహెర్‌బాబా సెంటర్లలో జనవరి 31న అవతారుని అమరతిథి వేడుకలు జరుపుతారు. మెహెరాబాద్‌దాకా వెళ్ళలేని వారు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో గల మెహెరస్థాన్‌కు, హైదరాబాద్‌లోనైతే ఈసామియాబజార్‌లోని కోఠి మెహెర్ సెంటర్, లేదా జూబ్లిహిల్సు రోడ్డు నంబరు 36 చివరన గల జూబ్లి సెంటర్‌లకు బాబా ప్రేమికులు పెద్దఎత్తున హాజరవుతారు. అలాగే, రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో మెహెర్‌బాబా కేంద్రాలున్నాయి. అన్నింటా కూడా



అమరతిథి వేడుకలు ఘనంగా జరుపుతారు. అవతార్ మెహెర్‌బాబా 1969 జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో భౌతిక దేహత్యాగం చేశారు. కాబట్టి మెహెర్‌బాబా భక్తులందరూ మెహెరాబాద్‌లోని బాబా సమాధి దగ్గర జనవరి 31న మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 వరకూ మౌనావతారుడు మెహెర్‌బాబాను స్మరిస్తూ- అందరూ మౌనంగా ఉంటారు. అదేవిధంగా అన్ని మెహెర్‌బాబా కేంద్రాలలో ఆ సమయంలో బాబా భక్తులు మౌనం పాటిస్తారు.

**ఏదేని కారణంగా, పని ఒత్తిడిలో బాబా కేంద్రాలకు వెళ్ళలేనివారు వారెక్కడ వున్నా జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 నిముషాల సమయంలో మెహెరుడిని తలుచుకుంటూ అవతారుని దివ్యాశీశ్శులు పొందగలరు. ఇదొక అరుదైన మహత్తర అవకాశంగా భావించవల్సింది.**

మెహెర్‌బాబా 1925 జూలై 10 నుండి మౌనంలో వున్నారు. మౌనంగా వుంటూనే ఆయన అనేక సందేశాలు సమస్త మానవాళి కోసం అందజేశారు. మౌనంగా వుంటూనే – ఆయన గాడ్ స్పీక్స్- **'భగవద్వచనం'**- అనే గ్రంధం రాశారు. ఇప్పటికే అనేక దఫాలు పునర్ముద్రితమైన ఈ గ్రంథం, కనీసం ఒకసారైనా చదవమని బాబా తన భక్తులను కోరారు. ఈ గ్రంధాన్ని మహాత్మాగాంధీకి, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇలా పలువురు పెద్దలు- ప్రముఖులకు సయితం బాబా భక్తులు అందజేశారు. అన్ని బాబా కేంద్రాలలో భగవద్వచనం ప్రతులు లభ్యమవుతున్నాయి.

మెహెర్‌బాబా మానవ రూపంలో వచ్చిన సాక్షాత్తూ ఈ యుగావతారుడు, భగవంతుడు. భగవంతుడు మానవరూపంలో మన మధ్యకు వచ్చినప్పుడు ఏ యుగంలోనైనా – భగవంతుడిని దరిచేరి, ఆదరించి, ప్రేమించిన వారి సంఖ్య పరిమితంగానే వుంటుంది.

## అనంతమైన భౌతిక బాధలు

మెహెర్‌బాబా సమస్తమానవాళి కోసం అనంతమైన భౌతిక బాధలు అనుభవించారు.

ఎన్నో సంవత్సరాలు ముందుగానే మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన దేహత్యాగం గురించి అనేక సంకేతాలు ఇచ్చారు.





1969 ఏప్రిల్ 10 నుండి జూన్ 10 వరకూ మూడు నెలలు పూనేలోని గురుప్రసాద్ భవనంలో తన దర్శనం – సహవాస్ తన ప్రేమికులకు ఇస్తానని మెహెర్‌బాబా ప్రకటించారు. కానీ, 1969 జనవరి నెలలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆయన దేహంలోని రక్తంలో యూరియా శాతం అనూహ్యంగా పెరిగింది. ఇది పరిశీలించిన వైద్యులు మెహెర్‌బాబాను తక్షణం వైద్య పరీక్షల నిమిత్తం పూనేలోని పెద్ద ఆసుపత్రికి తరలించాలని కోరారు. కానీ, మెహెర్‌బాబా అందుకు అంగీకరించలేదు. ఆయన దగ్గర అతి సన్నిహితంగా వుండే బాబా ప్రేమికులు బాబా మండలి సభ్యుల ఆవేదనను ఆయన సున్నితంగా తిరస్కరించారు.

**If you want me to drop this body, then take me to Poone!**

**Otherwise, don't talk of going there** అని బాబా సంజ్ఞలతో పూనేకి వెళ్ళడాన్ని వారించారు. అదేసమయంలో మండలివారిని బుజ్జగించే ధోరణిలో –తన దర్శన సహవాస్ విషయమై ప్రస్తావిస్తూ- నేను నా భక్తులకు, ప్రేమికులకు పడుకుని దర్శనమిస్తాను. అలాచేస్తే బాగుండదా?? అని ప్రశ్నించారు.

**"If I give my darshan to my lovers lying down, would there be anything wrong in that, He asked"** అలా ఏం లేదు బాబా. నీకు ఎలా వీలుగా వుంటుందో అదే మేమందరం కోరుకుంటాం అని, బాబా మండలి జవాబిచ్చారు.

1969 ఏప్రిల్ నుండి మూడు నెలల పాటు పూనేలో దర్శన – సహవాస్ నిర్వహిస్తామని సమాచారం అందరికీ పంపాం. బాబా ఆరోగ్య పరిస్థితి బాగాలేదు కదా! ఈ పరిస్థితుల్లో బాబా దర్శన కార్యక్రమం సాధ్యమవుతుందా? వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తే ఎలా వుంటుంది అని బాబా మండలి వారు ఆందోళన చెందుతుంటే,

ఇది గమనించిన అవతారుడు ఏమన్నారో తెలుసాండి!!

ఈ దఫా తానిచ్చే ఆఖరి దర్శనం చాలా విభిన్నమైంది. మౌనావతారునిగా తానిచ్చే ఈ దర్శనం చిట్ట చివరిది, అనన్య సామాన్యమైనదీను- అని బాబా నిర్ద్వందంగా ప్రకటించారు.

**"It will be different from all darshans, and it will be the last in silence. It will be the darshan of darshans unparalleled".** అన్నారు.

ఇలాగే మరో సందర్భంలో "ఏమీ ఆలోచించకండి. బాధపడొద్దు. ఈ నెలాఖరు కల్లా (జనవరి 1969) అంతా బాగు- బాగు"- అని సందేశమిచ్చారు.

**Don't worry. All will be well by the end of this month**

ఈ మాటల్లో నిక్షిప్తమైన గూఢార్థం మెహెరుని సన్నిహితులు సయితం చివరిక్షణం



దాకా గ్రహించలేదు.

జనవరి 10 నాటికి అవతారుని ఆరోగ్యం క్రమేణా క్షీణించసాగింది.

**I am God and I suffer for everyone, but if you go on serving me as conscientiously as you are now, I will get well** అని బాబా అన్నారు.

జనవరి 12 తర్వాత బాబా మండలి హాలులోకి రాలేదు. రోజురోజుకీ ఆయన ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. మండలి సభ్యురాలు డాక్టర్ గోహెర్ బాబాకు దగ్గరగా వుండి – వైద్య సేవలు అందజేసింది.

బాబా ఆరోగ్యం బాగాలేకున్నా– తన మండలి ప్రేమికుడు– భావూ కల్చూరీ జన్మదినం జనవరి 13న గుర్తుంచుకుని, ఆరోజున బాబా ఆయన్ని దగ్గరగా తీసుకుని, ప్రేమతో తన ఆలింగనం ఇచ్చారు.

మెహెరాబాద్‌లో జనవరి 14న సంక్రాంతి పండుగను వేడుకగా జరుపుకున్నారు. ఆ రోజున పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్–ఇ–స్టీవెన్స్– బర్త్‌డే జరిపారు. బాబా అందరికీ స్వీట్లు పంచారు. డాన్‌కు బాబా తన ఆలింగనం ఇచ్చారు.

జనవరి 24న బాబా ప్రేమికుడు ఆస్ట్రేలియన్ దేశీయుడు, కవి– పండితుడు ఫ్రాన్సిస్ బ్రాబ్‌జాన్ బర్త్‌డేని కూడా బాబా సమక్షంలో జరుపుకున్నారు. ఆ రోజున బాబా ఆయన్ని ప్రేమతో తన అక్కున తీసుకున్నారు.

ఆ రోజు రాత్రిపూట భావూజీతో బాబా సంజ్ఞలతో ఇలా అన్నారు.

“నేను చెప్పేది శ్రద్ధగా వినమని ఆదేశిస్తూ – నా జీవిత చరిత్రని పద్యరూపకంలో రాయమని ఆదేశించారు.

బాబా తీవ్ర అనారోగ్యంతో బాధలో వున్నారు. అంతటి బాధలో కూడా బాబా భావూజీని 800 పుటలలో తన జీవిత కథను, అందరికీ అర్థమయ్యేరీతిలో, సులువుగా వుండే భాషలో రాయమని, తన సహాయం భావూకు తప్పక ఉంటుందని అన్నారు.

నీవు ఏది రాసినా నాకు నచ్చుతుందని మెచ్చుకోలుగా ప్రోత్సహించారు.

నీవు బాగా రాయగలవని, బాబా భావూకి కితాబిచ్చారు.

**Listen carefully to what I say. I am giving you very important work. I want you to write my biography in verse.**

ఈ మాటలు బాబా చెప్పేటప్పుడు ఆరోగ్యం బాగాలేక తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆ





బాధను చూడలేక యిప్పుడేమీ వద్దు బాబా – నీ ఆరోగ్యం కుదుటపడ్డాక అన్నీ వివరంగా చెబుదువులే అన్న భావూ మాటల్ని లెక్కచేయక, బాబా తన సంజ్ఞలు కొనసాగిస్తూ

**I tell you honestly. Remember it, I like your writing very much. And when I like it what more do you want** అని తిరిగి అన్నారు.

బాబా ఆదేశాల ప్రకారం భావూజీ ఆ దరిమలా హిందీలో అవతారుని జీవిత చరిత్రను ‘మెహెర్ దర్శన్’ పేరిట పద్యంలోనూ, వచనంలో – **‘మెహెర్‌ప్రభు’** అని రాశారు.

అలాగే ఇంగ్లీషులో ఈ గ్రంథం Lord Meher పేరిట లభిస్తోంది. అవతారుని సమగ్ర జీవితచరిత్ర, ఎనిమిది సంపుటాలలో, ఐదువేల పేజీలలో అత్యంత సరళమైన మధురమైన ఇంగ్లీషులో రాసిన ఈ గ్రంథం ప్రతిఒక్కరూ చదవాలి. ప్రతి బాబా ప్రేమికుని ఇంట్లో ఈ పుస్తకాలు ఉండటం ఎంతో అవసరం.

పద్యరూపంలో హిందీలోని మెహెర్‌దర్శన్, తెలుగులో **“మెహెర్‌దర్శన్”** పేరిటనే Dr. MBVIR శర్మ– ‘ద్విపదలో’ అనువదించారు. శ్రీ దశిక ప్రసాదరావు, మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు ఈ గ్రంథాన్ని ప్రచురించి– బాబా ప్రేమికులందరికీ అందజేశారు. ఈ ప్రతులు కొద్దిపాటి సంఖ్యలో ఇంకా లభ్యమవుతున్నాయి. ఈ ప్రతులకు (9959553218) సంప్రందిచగలరు.

“It was His wish that I write it and by doing so, I have fulfilled His last orders to me” అన్నారు

జనవరి 29 నాటికి బాబాకు Jolts – ఈడ్పులు వంటి వాటితో తీవ్ర బాధ అనుభవించారు. ఈ సమయంలో జనవరి 30న బాబా తన మండలి సభ్యుడు, అవతారునికి అత్యంత సన్నిహితుడైన ఏరుచ్‌ని పిలిపించి, మెహెరాబాద్‌లో వుంటున్న బాబా మండలి సభ్యులు పాద్రీ, ఛగన్– లను మెహెరాజాద్‌కు (బాబా నివాసముంటున్న ప్రాంతం) ఏడురోజులు ఇక్కడ వుండేలా వారిని రమ్మనమని కబురు పంపమన్నారు.

ఈ కబురు అందగానే పాద్రీ మెహెరాజాద్‌కు వచ్చాడు.

పాద్రీ మెహెరాజాద్‌కు వెళ్ళాక, మెహెరాబాద్‌లో వుంటున్న మహ్మద్‌మస్తు, స్థానిక బాబా ప్రేమికుడు– ‘సిద్దూ’ని పిలిచి పాద్రీ గురించి వాకబు చేయగా, సిద్దూ జరిగిన విషయమంతా క్లుప్తంగా మస్తుతో చెప్పాడు.

ఈ మాటలు విన్న మస్తు, పాద్రీ రేపటికల్లా తిరిగి వస్తాడులే! అని అన్నాడు. **‘దాదా’** (బాబా) కూడా రేపు ఇక్కడకు వస్తున్నాడు. గుస్తాద్‌జీలో (ఆయన 1958లో మరణించాడు) కలుస్తున్నాడని చాలా స్పష్టంగా మహ్మద్ మస్తు సిద్దూతో అన్నాడు.

మహ్మద్ మస్తు మాటలు సాధారణంగా అందరికీ అర్థంకావు. అలాంటిది ఈ నాలుగు మాటలు మాత్రం మహ్మద్‌మస్తు చాలా సుస్పష్టంగా పలికాడని సిద్దూ పేర్కొంటాడు

## Remember this I am not this body

ఎప్పటిలాగా భావూజీ రాత్రి కాపలాదారునిగా 1969 జనవరి 30న బాబా సమక్షంలో వున్నారు. అప్పుడు సమయం రాత్రి 9.15 నిముషాలు. బాబా చాలా ఆనందంగా కనిపించారు. ఆరోగ్యంగానూ అగుపించారు. బాబా భావూజీతో సంజ్ఞలు చేస్తూ ఇది గుర్తుంచుకోండి!! నేను ఈ శరీరాన్ని కాదు.

"Remember this -- I am not this body" - అని బాబా ప్రకటించారు.

అనంతరం - మండలి ప్రేమికుడు అలోబా తన డ్యూటీకై వచ్చాడు.

నీవు వెళ్ళి విశ్రాంతి తీసుకో అని బాబా భావూతో అన్నారు.

ఐతే, ఒక గంట తర్వాత తిరిగి బాబా - భావూజీని పిలిపించారు.

**ఈ సమయంలో భావూజీతో బాబా కేవలం రెండు మాటలు మాట్లాడారు.**

**याद रक** - గుర్తుంచుకో!! I am not this body

నేను ఈ శరీరాన్ని కాదు.

నేను భగవంతుడిని అని స్పష్టంగా ప్రకటించారు.

ఇలా మాతో బాబా చాలాసార్లు అన్నారు. కానీ ఈ దఫా బాబా याद रक - I am not this body అన్న మాటలు నా హృదయానికి తాకేలా, బాబా తన సంజ్ఞలతోకాక - తన గొంతుతో చాలా స్పష్టంగా అన్నారని, భావూజీ ఆనాటి రాత్రి మాటలు తన జ్ఞాపకాలుగా చెప్పారు.

**"Although Baba's voice was feeble," Bhau recalled, "the sound was audible and clear, and its intensity and impact very, very force-ful. It conveyed so great an impression, that my mind itself neither registered nor questioned the fact that Baba was speaking"**

**"Yes- Baba is not the body" - I said**

**" Don't be anxious" Baba gestured. Don't worry about me. Go to sleep.**

బాబా గొంతు చాలా నీరసంగా వుంది. కానీ చాలా స్పష్టంగా నా చెవులకు బాబా మాటలు వినపడినాయి. నేను కూడా వినయంగా అవును బాబా- నీవు భగవంతుడివి. ఈ శరీరధారివి మాత్రం కాదన్నాను. ఆందోళన చెందవద్దు. నా గురించి ఆలోచించకండి. వెళ్ళి నిదురపో- అని తిరిగి బాబా సంజ్ఞలతో తనకు సూచించారని భావూ అన్నారు.





జనవరి 30న బాబా సుమారు నాలుగు గంటలు బాగానే విశ్రాంతి తీసుకున్నారు. ఈడ్పులయితే తరచు తీవ్రంగానే వచ్చాయి. మరో ఏడురోజుల తర్వాత నేను నూరుశాతం బాగవుతాను. ఇక ఆపై ఈ బాధలు నాకుండవు అని బాబా ఏరుచ్‌తో అన్నారు.

జనవరి 31 ఉదయం 7 గంటలకు బాబా పురుషమండలి అందరూ బ్రేక్‌ఫాస్ట్‌కు వెళ్ళమని చెప్పారు. స్త్రీ మండలి మెహెరా- మణి- తదితరులందరూ బాబా సమక్షంలో వున్నారు. బాబాని అమితంగా ప్రేమించే- స్త్రీ మండలిలోని మెహెరాకానీ, వైద్యులు కానీ- బాబాకు దగ్గరగా వుంటే ఆ క్షణంలో బాబాకు ఎలాంటి ఆరోగ్య సమస్య వుండేది కాదు. అదే ఆ రోజూ జరిగింది. స్త్రీ మండలి సభ్యులు బాబా గదిని శుభ్రంచేశారు.

అనంతరం 8 గంటల సమయంలో బాబా తన దగ్గరకి మండలి వారినందరినీ పిలిపించారు. బాబా వారందరితో ముచ్చటించారు.

Goher is not responsible for my health. Remember this that, I am God, అని సంజ్ఞలతో మండలి వారిని హెచ్చరించారు.

ఆ తర్వాత తిరిగి తీవ్రమైన ఈడ్పులు వచ్చాయి. డా॥ గోహెర్ ఇంజక్షన్‌లు యివ్వబోతుంటే, బాబా ఆమెను వారిస్తూ- నేను భగంతుడినన్న సంగతి మరచిపోవద్దన్నారు. పాద్రీ హోమియో పిల్స్ ఇచ్చాడు.

పూనేలో వుంటున్న ప్రముఖ వైద్యనిపుణులు డా॥ గిండే కోసం కబురు పంపారు.

కానీ ఆయన సమయానికి రాలేదు. డా॥ గిండే వచ్చాడా? అని బాబా తరచు అడిగారు. మధ్యాహ్నం 12 సమయంలో వచ్చిన తీవ్రమైన ఈడ్పులు బాబాను కుదిపివేశాయి.

దాంతో ఆయన శ్వాస స్తంభించింది.

ఆ తర్వాత 12.40 ని॥ అహ్మద్‌నగర్ నుంచి బాబా కార్యదర్శి- ఆదీ.కె.ఇరానీ, డా॥ గిండే వచ్చారు.

అనేక దఫాలు చర్చలు జరిపాక, మండలి సభ్యులందరూ మెహెరుడ్ని మెహెరాబాద్‌కు - ఆయన ముందుగా నిర్మించుకున్న సమాధి ప్రాంగణానికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. ఈ మేరకు బాబా ప్రేమికులందరికీ టెలిగ్రాంలు పంపారు. పలు దినపత్రికలు ఈ వార్తను విస్తృతంగా ప్రచురించాయి. ఆకాశవాణి, బిబిసి ప్రసార మాధ్యమాలు కూడా తమ వార్తలలో బాబా భౌతిక దేహత్యాగం గురించి ప్రసారం చేశాయి.

సాధారణంగా మానవ మృతదేహాన్ని, శ్వాస ఆగిన తర్వాత కనీసం 20 గంటల్లో సమాధి లేదా ఖననం చేయాలి. ఈ విషయమే ప్రముఖ వైద్యులు డా॥ గిండే ప్రస్తావిస్తూ, ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు బాబాను సమాధిలో వుంచాలని తొందరచేశారు.

ఐతే, బాబా ఆఖరి దర్శనంకోసం దేశం నలుమూలల నుండి ఎందరో ప్రేమికులు వస్తున్నామని, అప్పటిదాకా వేచివుండాలని విజ్ఞప్తులు చేస్తూ- అనేక టెలిగ్రాంలు ట్రస్టువారికి అందాయి. అలాగే ఎందరో విదేశీయులు సయితం తాము బయల్దేరామని, తాము వచ్చేదాకా సమాధి కార్యక్రమాన్ని వాయిదా వేయ్యాల్సిందిగా అభ్యర్థనలు కోకొల్లలుగా వచ్చాయి.

మెహెరాబాద్‌లో డా॥ గిండే మాత్రం ఈ వాయిదా విషయంలో సముఖంగా లేరు.

ఎందరో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఆనాడు అవతారుని దివ్యదర్శనం పొందారు.

ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసేవారు- సెలవలు వుండీ లేక- తగిన అనుమతి తీసుకోకుండా- కట్టుబట్టలతో హుటాహుటిని మెహెరాబాద్ చేరిన వారెందరో!!

జనవరి నెలలో మెహెరాబాద్‌లో విపరీతమైన చలి. ఉన్ని దుస్తులు వాడకం తక్కువగావుండే తెలుగు ప్రాంతీయుల బాధ వర్ణణాతీతం.

విశాఖ నివాసి శ్రీ త్రినాథ్ రథోగారి విషయానికి వస్తే- ఆయన తరచు చెప్తుంటారు, బాబా కబురు తెలియగానే తాము చిన్నకారు నొకదాన్ని మాట్లాడుకుని మెహెరాబాద్‌కు ప్రయాణమయ్యారన్నారు.

ఐదుగురు ప్రయాణించగల కారది. బాబా ప్రేమికులు మరొకరు తానుకూడా వస్తానన్నారు. ఎవరో ఒకర్ని తగ్గించాలి కదా! దాంతో శ్రీ రథో ఆయన భార్యను నిలిపివేసి, బాబా ప్రేమికునికి స్థానం కల్పించామన్నారు. ఇదొక రకమైన బాబా ప్రేమలో త్యాగం అన్నా అతిశయోక్తి కాదు. మెహెరాబాద్ చేరారు. బాబా దర్శనం చేసుకున్నాక ఒంటిపైన దుస్తులు మార్చాలని ప్రయత్నించి సూట్‌కేస్ తెరిస్తే - శ్రీమతి రథోగారి చీరలున్నాయి. ఆఖరి నిముషపు ప్రయాణపు తొందరలో తెలియక పెట్టెలు మారాయి. ఆవిడ చీరలతోనే చలికి తట్టుకున్నానని, ఇదొక అవతారుని దివ్యలీలగా భావించానని- శ్రీ త్రినాధ రథో- చెప్పడం- మాకింకా గుర్తుంది.

చిన్న విషయాల్లో కూడా అవతారుని దివ్యలీలను బాబా ప్రేమికులు గమనించాలి.

తన ప్రేమికులందర్నీ అవతారుడు కంటికి రెప్పలా కాపాడతానన్నారు. ఈ విషయం ఆయన భక్తులకు - ప్రేమికులకు గల అనుభవాలు ఎన్నో. ఇలా ఆనాడు హుటాహుటిన మెహెరాబాద్‌కు బయల్దేరిన వారి సంఖ్య అసంఖ్యాకం అనొచ్చు.





ఐతే డా॥ గిండే, ఫ్రాన్సిస్ బ్రాబజాన్‌లు త్వరగా బాబా సమాధి కార్యక్రమం ముగించాలని గట్టిగా పట్టుపడుతున్నారు. అంతే పట్టుదలతో మరికొందరు బాబా మండలిసభ్యులు - దూర ప్రాంతాలనుంచి విచ్చేసే బాబా ప్రేమికులకోసం కొంతసేపు నిరీక్షించాలని పట్టపట్టారు. ఏదైతేనేమి వీరి విజ్ఞప్తి చివరాఖరకు అంగీకరించడమైంది

బాబా ముందుగా ప్రకటించినట్లు I will give darshan lying down అన్న మాటలకు అర్థం - మండలి వారికి, బాబా ప్రేమికులకు ఆనాడు అర్థమయింది. ఫిబ్రవరి ఒకటో తేదీన బాబా సమాధి కార్యక్రమం నిర్వహించాలనుకున్నా ఏరోజు కారోజు వాయిదా వేస్తూ- అవతారుడి భక్తుల కోసం, ఆయన ఆఖరి భౌతిక దివ్య దర్శనం కోసం ఏడురోజుల పాటు ఉంచారు. వైద్యులు ఆందోళన చెందినట్లు అవతారుని దేహంలో ఏడురోజులలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా దేహం చుట్టూతా ఐసుగడ్డలుంచారు. ఆ ఐసుగడ్డలపై వరిపొట్టు చల్లారు. మెహెర్‌బాబా పడుకుని దివ్య దర్శనం ఇస్తున్నట్లుగానే ఆనాటి దృశ్యం చూసిన వారు చెప్తారు.

మెహెరుడి వదనం ఎంతో ప్రశాంతంగా వుంది. ఆయన ముఖ వర్చస్సు పచ్చని పసిడిగా కాంతులీనుతూ వుంది.

అవతారుని ఆఖరి దర్శనం పొందిన కొందరి అదృష్టవంతుల్లో ఈ రచయిత కూడా వున్నాడు. అప్పటికి నా వయస్సు పది సంవత్సరాలు. ఆరవ తరగతి చదువుతున్నట్లు గుర్తు. బాబాని సమాధిలో వుంచిన తర్వాత మూడవ నుంచి మొదలు ఏడవ రోజు వరకూ- మెహెరాబాద్‌లో బాబా సమాధి దగ్గర మా తల్లిగారైన మల్లాది సుశీలాకృష్ణతో కల్సిఉండే అవకాశం ఆనాడు అవతారుడు కల్గించాడు. అవతారుని ఆ దివ్య మంగళ స్వరూపంలో ఏడవ రోజున కూడా ఎలాంటి మార్పు రాలేదు.

బాబావారి కడపటి భౌతిక దర్శనార్థం దేశం నలుమూలలనుంచి వచ్చే వారి సంఖ్య వేలల్లో ఉంది. ఈ మాదిరిగా మెహెరాబాద్‌కు బాబా రాకతో - ఒక్కసారి అక్కడి గ్రామీణ వాతావరణంలో ఎంతో మార్పు వచ్చింది. రోడ్డు ప్రక్కన పలు టీ స్టాళ్ళు వెలిసాయి. ఆ ఏడు రోజులు - మెహెరాబాద్‌లో రైళ్ళు ఆగాయి. అనేక ప్రాంతాల నుంచి వచ్చే బాబా ప్రేమికులను అక్కడ దించి, వారికి అభివాదం చేసేలాగ గట్టి కూత పెట్టుకుంటూ రైళ్ళు ముందుకు సాగాయి. అప్పట్లో మెహెరాబాద్‌లో కరెంటు లేదు. రాత్రిపూట పూర్ణచంద్రుని కాంతులతో ప్రశాంతంగా ఆ పరిసరాలున్నాయి. విజయవాడ ప్రేమికులు శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావులు రెండు/ మూడవ రోజున మెహెరాబాద్‌లో అడుగిడుతూనే అహ్మద్‌నగర్ నుండి పవర్ జనరేటర్ తెప్పించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

అనంతరం ప్రేమికుల సౌకర్యార్థం షామియానాల ఏర్పాటు జరిగింది. వాటిల్లోనే

ప్రేమికులు భజనలు– కీర్తనలు హృదయాంతరాలలోని ఆర్తనాదాల్ని ఆలాపనగా రాత్రీ–పగలు జరిగాయి. మొట్టమొదటిగా వచ్చిన విదేశీ ప్రేమికుడు డాన్–ఇ–స్టీవెన్స్. ఆ తర్వాత హరికెన్మోర్, ఆదీ జూనియర్, రిక్ బాప్ మాన్, ఇలా పలువురు ఫిబ్రవరి 4 కల్లా మెహెరాబాద్ బాబా సమాధి ప్రాంగణానికి చేరారు.

ఎంతో వేదనతో, ఆవేదనతో మెహెరాబాద్ చేరినవారు కళ్ళనిండా నీళ్ళునింపుకుని అవతారుడ్ని దర్శించుకున్నారు. అవతారుని దర్శనం చేసుకున్నాక కొందరు తెలియని ఆనందం అనుభవించారు. మరి కొందరి రోదన అనంతంగానే వుంది. ఆ ఏడ్రోజులూ వారి బాధ వర్ణణాతీతం. మనస్తాపంతో స్పృహకోల్పోయిన వారూ ఉన్నారు.

ఆ ఏడురోజులలో బాబా దేహంలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా చాలా ప్రశాంతంగా నిదురపోతున్నట్లే అగుపించారు. హరికెన్‌మోర్ బాబా ప్రార్థనలు 7 గం॥లకు ప్రతిరోజు ఉదయం పఠించారు. అలాగే, కేశవనారాయణ్ నిగం– మెహెర్ చాలీసా చదివాడు. బాబా ట్రస్టు విచ్చేసే ప్రేమికులకు కనీస సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని, అందుకు తామెంతో చింతిస్తున్నామన్నారు. అందుకు తమదే పూర్తి బాధ్యతగా పేర్కొంటూ, బాబాని దర్శించుకున్న వారందరూ దయచేసి వారి వారి స్వగ్రామాలకు తిరిగి వెళ్ళమని విజ్ఞప్తులు చేసారు.

ఐతే, ఎవరు వెళ్తారు. బాబా సమాధి కార్యక్రమం పూర్తయ్యే వరకూ ఎవరూ అక్కడ్నుంచి కదలడానికి సుతారామం సుముఖత చూపలేదు.

మెహెరుని దేహం decomposition అయ్యే పరిస్థితిలో సమాధి కార్యక్రమం చేపట్టాలని, డా॥గోహెర్ పరీక్ష చేస్తున్నారని, ఈ మేరకు ప్రతిరోజూ ట్రస్టు వారు మైకులో ప్రకటనలు చేసేవారు. ముందుగా బాబాని ఏడురోజులు అలా సమాధిలో ఉంచుతారని ఎవరూ ఊహించలేదు. ఐతే, తమాషాగా అవతారుని భౌతిక దేహంలో ఎలాంటి మార్పులు లేకపోవడంతో, దూర ప్రాంతాలనుంచి అనేక వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రేమికులకోసం, వారికి వీలుగా– బాబా సమాధిని ఏరోజుకారోజు వాయిదా వేస్తూ వచ్చారు.

"ఈ భౌతిక బాధలకు రాబోయే 7 రోజులలో తాను పూర్తిగా దూరమవుతానని బాబా పలుమార్లు హెచ్చరించారు". ఈ మాటలనే మండలి సభ్యులు బాబా సందేశంగా తీసుకుని 1969 ఫిబ్రవరి 7 శుక్రవారం మ॥ 12.15 ని॥ సమాధి చేయాలని కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. మరోవిశేషం, జొరాస్టరు క్యాలెండర్ ప్రకారం అవతారుని జన్మదినం ఫిబ్రవరి 7 అయింది.

ఫిబ్రవరి 7 ఉ॥ 4.30 కల్లా అందరూ బాబా సమాధిని చేరారు. సరిగ్గా ఐదు గంటలకు మండలి వారితోసహా కొన్ని వేలమంది ఆ ప్రాంగణంలో వున్నారు.





**"సచ్చితానంద పరమానంద– మెహెర్‌బాబా విద్యానంద"** నామ సంకీర్తన, నిరంతరంగా జరిగింది. ఆ రోజున తెల్లారేసరికే వేలాది భక్తులు సమాధి వద్ద క్యూలు కట్టారు. కొందరికి రెండు నిముషాలపాటు సమాధిలో కూర్చునే అవకాశంకూడా ట్రస్టు కల్పించింది. ఫిబ్రవరి 7 మధ్యాహ్నం 12.15 ని॥ బాబా సమాధి అవుతున్నారని స్థానిక దిన పత్రికలు ముందుగానే విస్తృత ప్రచారం యిచ్చాయి. దాంతో దగ్గర్లోని ప్రజలు సయితం తండోపతండాలుగా బాబా సమాధి ప్రాంగణానికి విచ్చేసారు.

మహ్మద్ మస్తుని కూడా బాబా దర్శనార్థం పాద్రి – సిద్దూలు స్వయంగా తీసుకొచ్చి– అవతారుని దర్శనం యిప్పించి, తిరిగి ఆయన ఉండే గదికి తీసుకెళ్ళారు. సరిగ్గా మ॥ 12 గం హరికెన్‌మోర్ పర్వద్విగార్, పశ్చాత్తాప ప్రార్థనలను తన సహజ ధోరణిలో ఉద్వేగంగా– బిగ్గరగా చదివారు. మ॥ 12.15 ని॥ బాబా సమాధి కార్యక్రమం ప్రారంభించారు. అందరికీ అవతారుని సమాధిపై **'మృత్తిక'** చల్లే అవకాశం కల్పించారు. అనంతరం అవతారుని భౌతిక దర్శనభాగ్యం సా॥ 5 గంటలకు పూర్తిగా దూరమయింది. ఏడు రంగుల అవతారుని పతాకంతో బాబా సమాధి చేసిన ప్రాంతాన్ని కప్పారు. అనంతరం, బాబా స్త్రీ మండలి పుష్పగుచ్చాలు వుంచారు.

ఆ పిదప బరువైన హృదయాలతో బాబా ప్రేమికులు మెహెరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళారు. నాటినుండీ ప్రతి ఏటా జనవరి 31న అవతారుని అమరతిథి బాబా ప్రేమికులు ఘనంగా జరుపుకుంటున్నారు. పవిత్ర అమరతిథిలో పాల్గొనేందుకు వేలాది బాబా ప్రేమికులు మెహెరాబాద్‌కు తరలి వెళ్తున్నారు.

అలా మెహెరాబాద్‌కు వెళ్ళిన వారందరికీ ఒక ముఖ్యమైన సూచన– మెహెరాబాద్‌లో బాబా సమాధిని దర్శించుకుని మెహెర్‌బాబాని మనస్సునిండా నింపుకుని నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళవల్సింది.

ఇది అవతార్ మెహెర్‌బాబా తన ప్రేమికులకిచ్చిన ఆదేశం!!

# తణుకు

తణుకు పట్టణంలోని బొమ్మలవీధిలో రిటైర్డ్ ఇంజనీర్ శ్రీ పి. వి. యస్. యన్. శర్మ గారి ఆధ్వర్యంలో చక్కని ప్రేమిక సహవాస్ జరిగింది. ఉభయ గోదావరి జిల్లాలనుండి పలువురు బాబా ప్రేమికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శర్మ గారు సంకలనం చేసిన **అవతార్ మెహెర్‌బాబా వారి లీలామృతము** అనే గ్రంథాన్ని స్థానిక మునిసిపల్ కమీషనర్ శ్రీ బాలస్వామి ఆవిష్కరించారు. **– పి. శ్రీనివాసరావు,**

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

మామూలు వట్టి పనికిరాని ఇనుపముక్కనైన స్పృశించినంత మాత్రాన ప్రేమ పూరిత అమూల్య సేవాసాధనమగు ఒక పెన్నిదిగా మార్చగలిగిన అద్భుత ప్రభావముగల "వేదాంతి యొక్క రాయి"కున్న అసాధ్యమైన గుణము బాబా యొక్క భౌతిక సన్నిధానములోను, ఆయన ఉజ్జ్వల నాయకత్వమునందును వున్నది.

ఇది వర్ణించడానికి సులభమనుకునేంత నిజమైనది. వాచామగోచరమైన వర్ణించ శక్యము గానంత అతీతమైనది. అందువల్ల పైనచెప్పినది ఒక అలంకారమయిన భాషగా కనుపడవచ్చు. ఊహాతీతమైన యీ అద్భుతం బాబా చేసే ప్రతి పని ఒక వస్త్రమయితే అందులో కలిసిపోయి వేయబడిన జరీవలె ప్రకాశిస్తుంది. బాబా జీవితమందలి ఒక్కొక్క ఘట్టముయొక్క వివరాలు మానవ మందున అడుగున కప్పబడిపోయినా ఈ దివ్యస్మృతిమాత్రం మిగులుతుంది.

బెంగుళూరులో బాబా శక్తి మూడు ముఖ్యమైన మార్గముల గుండా ప్రవహించినది. అందులో బాగా కనిపించినది బైరమంగళలో ఆధ్యాత్మిక కేంద్రనిర్మాణము మిగిలిన రెండింటిలో ఒకటి పిచ్చి ఆశ్రమం యొక్క పర్యవేక్షణ, రెండవది మస్తు ఆశ్రమ ఆధ్వర్యము. ఈ మూడింటిలో బాబా హృదయమునకు అతి సన్నిహితమయినది మస్తు ఆశ్రమమే అని కనిపిస్తుంది.

సముద్రమట్టమునకు 3000 అడుగుల ఎత్తున ఉన్న పీఠభూమిపై వున్నది బెంగులూరు నగరం. అది విశాలమయిన అభ్యున్నతి చెందుతున్న మైసూరు రాష్ట్రమునకు ప్రభుత్వ రాజధాని. ఈ పట్టణము తోటలతోను ఉద్యానవనములతోను సుందరములగు తరువుల ఛాయలతో అలరాడచుండు సుదీర్ఘములగు మార్గములుతో విశాలములగు గృహములతోను, ఒప్పుచుండును. సైనికుల బూరాల రవములతోను. సైనిక శకటము ధ్వనులతోను నిండిన పటాలముల నివాసస్థానములు ఒక వైపున. వాణిజ్యముతో సందడిగా నుండెడి సందులలో సూర్యంశ్మి తెల్లగ ప్రకాశించు చిన్నయిళ్ళు ఒక వైపున ఉండును.

ఒక విశాలమగు చతురశ్రముగా నున్నతోట మధ్యలో చౌకముగానున్న తెల్లని పెద్ద యిల్లొకటి బాబాకి వాకరి శిష్యురాండ్రకును బస నిమిత్తము ఏర్పాటయినది. అ యిల్లు గోల్ఫ్ ఆట స్థలమున కెదురుగా నున్నందున "ది లింక్స్" అను పేరు కలిగియుండెను. ఆగస్టు 1939 మొదటి వారంలో బాబా సపరివా౦సమేతంగా అక్కడికి చేరుకొనిరి.





ఫలానా తేదీనుండి అని తెలియకుండానే మస్తు ఆశ్రముల ఆ గృహమునందు నెలకొని పెరిగినది. ఇండియాలో పెద్దపెద్ద యిండ్లలో సేవకుల నివాసములు ఇంటికి విడిగా సాధారణంగా వెనుక దొడ్డిలో ప్రహరీ గోడల వద్ద కట్టబడి యుండును. "దిలింక్స్" అను ఈయింటికి కూడా వెనుక గోడలకు ఆనుకుని చాలా గుడిసెలు పాకలు ఉన్నవి. తోటలో కొన్ని పాకలున్న ఒక మూలను బాబా ఎన్నుకుని అక్కడ 30 చతురపు గజాల ఆవరణలో తడికలో ఒక గోడకట్టించి ఆ పాకను కేటాయింపు చేయించారు.

బాబా ఉపయోగము కొరకు ఒక చిన్న కుటీరమును నేల మీద రాళ్ళు పరిపించి గోడలకు కప్పునకు తడకలే వేయించి తయారు చేసేరు. ఆ తడకల గుండా గాలి బాగా వీచుచుండును. క్రొత్తగా నిర్మించిన ఇటువంటి కుటీరములు చల్లగాను మంచి వాసనతోను నిండియుండును. మొదటిలో ఈ తడకల యిల్లు బాబా ఏకాంతముగా కొంతకాలం ఉపవాసము చేయుచూ ఉండుటకు నిర్మింపబడినది.

తరువాత ఆ ఆశ్రమములో అమూల్యమైన కేంద్ర స్థానముగా అది పరిణమించినది. ఈ ఆశ్రమం ఆరంభ దశలోని విశేషాలెవరికి అంత జ్ఞాపకంలేవు. అందుచేత అ సంగతి అంతటితో వదలి ఆశ్రమంలో బాబా కార్యముతో సంబంధించిన వ్యక్తుల గురించి కొంత వివరిస్తాను.

ఆశ్రమవాసుల కథలు చెప్పేముందు, ఆశ్రమానికి సంబంధం లేక పోయినా, బెంగుళూరులో మొదటి బాబా కలుసుకున్న ఒక గొప్ప ఆరవ భూమికలో నున్న బెంగుళూరు మస్తు గురించి చెప్పడం భావ్యం అని తోచుచున్నది. బెంగుళూరికి అతడు ఆధ్యాత్మిక అధికారి అని చెప్పవచ్చును. ఇతని పేరు చద్దర్ బాబా.

చద్దర్ అంటే దుప్పటీ అన్నమాట . వేషంలోగాని అలవాటులోగాని ఏదయినా ప్రత్యేకత ఉంటే సాధారణంగా దాన్ని బట్టి మస్తుకి ఎవరికయినా మారు పేరు రావడం మామూలు. అసలు పేరు తెలిసినా తెలియక పోయినా ఒక మస్తు ఎక్కడ ఎన్నాళ్ళుంటే అక్కడున్నటువంటి జనం అతనిని ఏదో ఒక పేరుతో వ్యవహరిస్తూ ఉంటారు.

తెల్లని తలవెండ్రుకలు కలిగి దగ్గరగా కత్తిరించుకున్న చక్కని వృద్ధుడు చద్దర్ బాబా. తెల్లని చిన్న గడ్డము కూడా పెంచుకున్నాడు. చిరిగి పోయిన గుడ్డలు కట్టుకుంటాడు. ఎప్పుడూ ఒక దుప్పటీ తన కూడా ఉంచుకునేవాడు.

జాగ్రత్తగా భుజంమీద వేసుకుంటాడు. లేదా ఒక్క కొంగు మాత్రం చేత్తో పట్టుకుని దుప్పటీ అంతా దుమ్ములో యీడుస్తూ నడుస్తాడు.

**– సశేషం**

# జీవిత సభ్యత్వం

## 2010 నవంబరు నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | నవంబరు 10 | బాలక్రిష్ణారావు, హైదరాబాద్ | రు. 500.00 |
| 2. | నవంబరు 10 | ఉమ, కేరాఫ్,బాలక్రిష్ణారావు, హైద్రాబాద్ | రు. 1000.00 |
| 3. | నవంబరు 10 | జి. శ్రీనివాస్, తాడేపల్లిగూడెం | రు. 1000.00 |
| 4. | నవంబరు 10 | గౌరు గోపాలక్రిష్ణారెడ్డి, యూ.ఎస్.ఏ | రు. 5000.00 |
| 5. | నవంబరు 10 | యం. సత్య బాపిరాజు, రేవడి, విశాఖ | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 8000.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/-

5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె. జె.నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**

# వాలంటీర్లు

తెట్టెకుంట బాబా సెంటర్ వారు 2011 జనవరి 31న మెహెరాబాద్‌లో నిర్వహించనున్న భోజన కార్యక్రమ నిర్వహణకు సుమారు నూరుమందికి పైగా వాలంటీర్ల అవసరమవుతుంది. ఆసక్తిగల వారు తమ వివరాలు శ్రీ దుగ్యాల ప్రభాకర్ (9441865485), చైర్మన్, నిర్వాహక కమిటీకు అందజేయవల్సిందిగా ఆయన కోరారు.





# మెహెరస్థాన్‌లో అమరతిథి ఏర్పాట్లు

అవతార్ మెహెర్‌బాబా 42వ అమరతిథి సందర్భంగా, 31.1.2010 సోమవారం ఉదయం 9 గంటల నుండి మెహెరస్థాన్ కొవ్వూరులో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కార్యదర్శి శ్రీ వై.ఎస్.రావు ఆహ్వానం పంపారు. ఉదయం 9 గంటలకు శ్రీ కోడూరి ప్రసాద్ సప్తవర్ణ పతాకావిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 08813-231864, 98481-11671 సంప్రదించగలరు

# అమరతిథి సందర్భంగా బాబా ప్రసాదం

వాడ్రేవ్ (భిలాస్‌పూర్) రామారావు, మెహెరాబాద్, ఇటీవల బాబాలో ఐక్య మయ్యారన్న సంగతి బాబా ప్రేమికులందరికీ తెలుసు. వారి స్మృత్యర్థం, 42వ అవతారుని అమరతిథి సందర్భంగా 2011 జనవరి 30వ తేదీ రాత్రి పూట, తిరిగి జనవరి 31వ తేదీ పగటిపూట-లంచ్, ఆ రోజు రాత్రి డిన్నర్ - మెహెరాబాద్‌లోని శ్రీ రామారావుగారి ఇంటి ప్రాంగణంలో ఒక్కో పూటకు సుమారు 350 మందికి చొప్పున ప్రత్యేకంగా అవతారుని ప్రసాదంగా భోజనాలు బాబా ప్రేమికులకు ఏర్పాటుచేసినట్లు వారి కుటుంబ సభ్యులు (9424147245) ఒక ప్రకటనలో తెలిపారు. బాబాప్రేమికులు ఈ అవకాశాన్ని- సద్వినియోగపరచుకోవల్సింది.

# అమరతిథి ప్రసాదం

అవతార్ మెహెర్‌బాబా 42వ వ అమరతిథి సందర్భంగా జనవరి 31వ తేదీ మెహెరాబాద్‌కు విచ్చేసే బాబా ప్రేమికులకు, సుమారుగా ఏడు వేల మందికి బాబావారి అమరతిథి ప్రసాదంగా ఫలహారం, ఉదయం 8గంటల నుండి 10 గంటలదాకా మధ్యాహ్నం ఒంటిగంట నుండి సా. 4 గంటల దాకా భోజనం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు శ్రీ దుగ్యాల ప్రభాకర్, తెట్టెకుంట సెంటర్, కరీంనగర్ జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు కరీంనగర్ జిల్లాలో గల తెట్టెకుంట అగ్రహారం, చంద్రంపేట, ఎల్లారెడ్డిపేట బాబా సెంటర్లు తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన అన్నారు. సుమారు పదిమంది వంటవారు, నూరుమంది పనివారులతో, భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టామని శ్రీ దుగ్యాల అన్నారు. అవతార్ మెహెర్‌బాబా ట్రస్టీ సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ జనవరి 31, ఉదయం 7 గంటలకు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నారని- శ్రీ దుగ్యాల చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణకు నూరుమందికి పైగా వాలంటీర్ల అవసరమవుతుంది. ఆసక్తిగల వారు తమ వివరాలు శ్రీ దుగ్యాల ప్రభాకర్‌కు అందజేయవల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాలకు శ్రీ దుగ్యాల ప్రభాకర్ (9441865485) సంప్రదించగలరు.